# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 23, జనవరి 2025 | 16 పేజీలు


## అర్హులందరికీ సంక్షేమ పథకాల అమలు



16లో.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

# నిధులకై ఎదురుచూపులు

ఎమ్మార్సీల నిర్వహణ మహా భారం

విద్యా సంవత్సరం ప్రారంభం నాటి నుండి మంజూరు కానీ నిధులు

సొంత డబ్బులతో నే కార్యకలాపాలు నిర్వహిస్తున్న వైనం

ఇబ్బందులు పడుతున్న, నిర్వాహకులు





జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త: క్రేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరక్షరాస్యత నిర్మూలించాలని ప్రతి ఒక్కరూ చదువుకోవాలని విద్యారంగా అభివృద్ధికి అనేక పథకాలు ప్రవేశపెట్టి నప్పటికీ మండల విద్యా వనరుల కేంద్రాలకు నిధులు సమకూర్చకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల ల బలోపేతానికి ఆనేక చర్యలు తీసుకుంటుంది. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపుకు మోలిక వసతులు ఏర్పాటు నూతన గదుల నిర్మాణాలు పకడ్బందీగా మధ్యాహ్నం భోజనం తదితర పలు పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసి అమలు చేస్తుంది. ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన కొనసాగిస్తున్నారు. మన ఊరు మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాలల కింద నిధులు మంజూరు చేసి సౌకర్యాలను కల్పిస్తున్నారు. మధ్యాహ్న భోజనము అమలు చేస్తున్నారు.

2 లో..

# సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే ముందంజ

ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో నూతన సంక్షేమ పథకాలు ఏర్పాటు

అర్హులైన చివరి లబ్ధిదారుడు వరకు సంక్షేమ పథకాల అందజేత

త్వరలో రేషన్ కార్డుల ద్వారా ప్రతి లబ్ధిదారుడికి 6 కిలోల సన్నబియ్యం సరఫరా

పథకాల అమలు పట్ల ప్రజలు ఆందోళన పడాల్సిన అవసరం లేదు

పథకాలకు అర్హుల ఎంపిక నిరంతర ప్రక్రియ ప్రజలు ఆందోళన చెందవద్దు

దరఖాస్తులు సమర్పణ కు చివరి తేదీ ఏమీ లేదు,అపోహలు, తప్పుడు వార్తలు నమ్మవద్దు



2 లో..

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉన్నదని, రాష్ట్రంలోనే చివరి లబ్ధిదారుడి వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం రాష్ట్ర నీటి పారుదల , పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, ఎంఎల్ సి జీవన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్ లతో కలిసి ధర్మపురి మండలలోని జైన గ్రామంలో నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సిఇఐఆర్ పోర్టల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



16లో..

రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్

పోగొట్టుకున్న, చోరీకి గురైన 200 మొబైల్‌ఫోన్స్ అప్పగింత

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త. పోగొట్టుకున్న, చోరీకి గురైన మొబైల్ ఫోన్స్‌ను సిఇఐఆర్ పోర్టల్ ద్వారా తిరిగి పొందే సేవలను సద్వినియోగం చేసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ప్రజలకు సూచించారు. సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ కమలాకర్ నేతృత్వంలో రామగుండం కమిషనరేట్ సిసిఎస్, ఐటి సెల్ బృందాలు రికవరీ చేసిన 200 సెల్‌ఫోన్స్‌ను కమిషనరేట్ కార్యాలయంలో ఫోన్ రికవరీ మేళాను బుధవారం ఏర్పాటు చేసి అందజేశారు. ముఖ్య అతిథిగా రామగుండం సిపి ఎం.శ్రీనివాస్ హాజరై బాధితులకు మొబైల్ ఫోన్స్‌ను అప్పగించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ దొంగతనం కాబడిన కానీ లేదా పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ల ఆచూకీ కోసం సిసిఎస్‌తోపాటు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో..

# నిధులకై ఎదురుచూపులు

**మొదటి పేజీ తరువాయి..**

పదవ తరగతిలో ఉత్తీర్ణత శాతం పెంపుకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. మరెన్నో పథకాలను అమలు చేస్తూ ముందుకు సాగుతున్న ప్రభుత్వం మండల రిసోర్స్ కేంద్రాల నిర్వహణకు నిధులు మాత్రం మంజూరు చేయడం లేదు. ఈ క్రమంలో ఆయా మండల విద్యాశాఖ అధికారులకు నిర్వహణ భారంగా తయారైంది. ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుండి నిధులు మంజూరు చేయలేదు. ఒక్క పైసా కూడా ఇవ్వకపోవడంతో మండల విద్యాశాఖ అధికారులకు, పనిచేస్తున్న సిబ్బందికి ఏమీ పాలు పోను పరిస్థితి నెలకొంది. గత డిసెంబర్ మాసంలో 20 రోజులకు పైగా సమస్యలు పరిష్కరించాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు రిలే నిరాహార దీక్షలు చేపట్టిన సంగతి తెలిసిందే. సర్వీసు క్రమబద్ధీకరించాలని, వేతనాలను పెంచాలని తదితర డిమాండ్లతో ఆందోళన చేపట్టగా ప్రభుత్వము స్పందించి ఉద్యోగుల నాయకులతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఆ తర్వాత కూడా మండలాల విద్యా వనరుల కేంద్రాలకు మాత్రం నిర్వహణలో భాగంగా నిధులు నేటికీ మంజూరు చేయలేదు. మండల స్థాయిలో మండల విద్యా వనరుల కేంద్రం పాఠశాలలకు సంబంధించి సమాచారాన్ని సేకరించడంలో ప్రధాన భూమిక వహిస్తుంది. జిల్లా విద్యాశాఖ అధికారులకు అడిగిన నివేదికలు అందాలంటే మండల స్థాయిలో విద్యా వనరుల కేంద్రం నుండి పంపాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో నిర్వహణ నిధులు మంజూరు కాకపోవడం ఇబ్బందిగా మారిందని తిప్పలు తప్పడం లేదని పలువురు ఉద్యోగులు వాపోతున్నారు. ఒక్కొక్క మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ తో పాటు ఇద్దరు ఆపరేటర్లు ఉద్యోగులు పనిచేస్తారు. గత కొంతకాలంగా మండల విద్యాశాఖ అధికారుల పోస్టులు ఖాళీగా ఉండటంతో రెండు నెలల క్రితం ఎంఈఓ లను కూడా భర్తీ చేశారు. ప్రస్తుతం ఎంఈఓ లే సొంత డబ్బులు వెచ్చించి ఎం ఆర్ సి కేంద్రాలను నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. ఏడు మాసాలుగా నిర్వహణకు నిధులు విడుదల కావడం లేదు. జగిత్యాల జిల్లాలో 18ఎంఆర్సీలు ఉన్నాయి., రెండు నూతన మండలాలు ఏర్పాటు అయినాయి, మండలంలో ఎమ్మార్సీ భవనాలు ఏర్పాటు చేయలేదు

కాగా జిల్లాలో 18 ఎం ఆర్ సి కేంద్రాలు ఉండగాస్వంత భవనాలలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. జిల్లాలో 380 గ్రామపంచాయతీలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ తీరుతెన్నులను పాఠశాలలకు సంబంధించిన నివేదికలను ఎంఈవో లే పంపాల్సి ఉంటుంది. ఇటు జిల్లా విద్యాశాఖ అధికారికి అటు ఉన్నత అధికారులకు నివేదికలను పంపుతారు. జగిత్యాల జిల్లాలో 18. మండల విద్యాశాఖ వనరుల కేంద్రాలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి 380 గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల నిర్వహణకు సంబంధించి నివేదికలను ఆయా మండల విద్యాశాఖ అధికారులు పంపాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఏడు మాసాలుగా నిధులు రాక నిరుత్సాహం చెందుతున్నారు. సంవత్సరానికి ఒక్కొక్క ఎంఆర్సికి నిర్వహణ నిమిత్తం 60 వేల రూపాయల నుండి 80 వేల రూపాయల వరకు ప్రభుత్వము నిధులు మంజూరు చేస్తుంది. ఈ విద్యా సంవత్సరం మాత్రం రూపాయి కూడా విడుదల చేయలేదు. తాగునీటి సౌకర్యం మరుగుదొడ్ల క్లీనింగ్ విద్యుత్ బిల్లులు ఇంటర్నెట్ చార్జీలు ఫర్నిచర్ మరమ్మతులు సమావేశాల నిర్వహణకు కావలసిన ఖర్చులకు సంబంధించి నిధులు ప్రభుత్వము విడుదల చేయాలి. ఎంతకాలం చేతి నుంచి ఖర్చు చేయాలో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. ఇబ్బందులను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం వద్ద బడ్జెట్ లేక నిధులు మంజూరు కావడం లేదు. మండల విద్యా వనరుల కేంద్రం నిర్వాహకుల ఇబ్బందులను గుర్తించి వెంటనే నిర్వహణ నిధులు విడుదల చేయాలని కోరుతున్నారు.

**జగిత్యాల జిల్లాలో అన్ని ఎమ్మార్సీలకు 50 గ్రాంట్ వచ్చింది..**

**కె రాము : జగిత్యాల జిల్లా విద్యాశాఖ అధికారి.**

జగిత్యాల జిల్లాలో 18 మండల విద్యా వనరుల కేంద్రాల కు స్వంత భవనాలలోఉన్నాయని, ఈ విద్యా సంవత్సరం మొదలైనప్పటినుండి నిధులు రాకపోవడం వాస్తవమేనని కొద్ది రోజుల క్రితమే ప్రతి ఎం ఆర్ సి కి 50 గ్రాంట్ వచ్చిందని త్వరలోనే వాటిని ఆయా మండల విద్యా వనరుల కేంద్రాలకు రిలీజ్ చేస్తామని పేర్కొన్నారు.



# సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే ముందంజ

**మొదటి పేజీ తరువాయి..**

ఈ సందర్భంగా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మహిళలకు, రైతులకు, రైతు కూలీలకు, నిరుద్యోగులకు , పేదలకు ఈ స్థాయిలో ఏ ప్రభుత్వం స్వతంత్ర భారతదేశంలో మేలు చేయలేదని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి సుమారు 90 లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని, గత 10 సంవత్సరాల కాలంలో ఎప్పుడు ఈ స్థాయిలో రేషన్ కార్డులు ఇవ్వలేదని, కేవలం 40 వేల కార్డులు మాత్రం అందించారని అన్నారు. జనవరి 26 నాడు ప్రారంభించి రాష్ట్రంలో అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు రేషన్ కార్డు వచ్చే వరకు ప్రక్రియ కొనసాగుతుందని, రాజకీయాలకు అతీతంగా రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని, ప్రజా పాలన కేంద్రాలలో దరఖాస్తు చేసిన, మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసినా, గ్రామ సభలలో దరఖాస్తు ఇచ్చిన విచారించి అర్హత మేరకు కార్డులు మంజూరు చేస్తామని అన్నారు.

గ్రామ సభలో ప్రకటించే ప్రాథమిక జాబితాలో పేరు లేని పక్షంలో దరఖాస్తు సమర్పిస్తే అర్హతను పరిశీలించి రేషన్ కార్డు మంజూరు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలు మండల కేంద్రాలు మున్సిపాలిటీలలో ఉన్న ప్రజాపాలన కేంద్రాలలో కూడా దరఖాస్తులు సమర్పించవచ్చని మంత్రి పేర్కొన్నారు.

రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు ప్రస్తుతం దొడ్డు బియ్యం సరఫరా అవుతున్నాయని, వీటిని చాలా మంది తినడం లేదని, నూతన రేషన్ కార్డుల జారీ తరువాత ప్రతి ఒక్కరికి 6 కీలోల నాణ్యమైన సన్న బియ్యం రేషన్ కార్డుల ద్వారా సరఫరా చేస్తామని అన్నారు.

ఉమ్మడి రాష్ట్రం ఉన్న సమయంలో సాచురేషన్ పద్ధతిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మించామని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత మరోసారి ఇందిరమ్మ ఇండ్లు పథకం ప్రారంభిస్తున్నామని, 100 శాతం ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు.

ప్రస్తుతం సొంత జాగా ఉండి ఇండ్లు లేని వారికి 5 లక్షల రూపాయలు అందిస్తున్నామని, ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులకు ఇంటి నిర్మాణానికి 6 లక్షల సహాయం అందజేయ బోతున్నామని అన్నారు. రైతు భరోసా కింద రైతులకు అందే సహాయం 20 శాతం పెంచి ఎకరానికి 12 వేల రూపాయలు అందజేస్తామని, వ్యవసాయ యోగ్యమైన భూమికి పంట వేసిన వేయకుండా రైతు భరోసా అందుతుందని అన్నారు.

భూమిలేని కూలీలకు స్వతంత్ర భారతదేశంలో ఎక్కడ లేని విధంగా రైతు కూలీల కుటుంబాలకు 12 వేల రూపాయలు ఇస్తున్నామని తెలిపారు. ఈ నాలుగు పథకాలను గ్రామసభలు నిర్వహించే ప్రజల సమక్షంలోనే లబ్ధిదారులను ఎంపిక చేసి జనవరి 26 నుంచి అమలు చేస్తామని, అర్హులైన చివరి వ్యక్తి వరకు లబ్ధి జరుగుతుందని అన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని, గ్రామ సభలలో ప్రతిపక్ష పార్టీ నాయకులు అవసరమైన సలహాలు సూచనలు అందించాలని కోరారు. జనవరి 26 నుంచి ప్రారంభించి అర్హత ప్రకారం రేషన్ కార్డులను అందరికీ జారీ చేస్తామని అన్నారు.

**ధర్మపురి మండలం జైన ప్రజా పాలన గ్రామ సభలో ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ పాయింట్స్**

గోదావరి తీరప్రాంత రైతాంగానికి కష్టకాలంలో నీటిని విడుదల చేయించిన జల ప్రదాత ఉత్తంకుమార్ రెడ్డి

ఇప్పటికే అర టిఎంసి నీటిని గోదావరిలోకి వదిలారు.

మరో అర టీఎంసీ నీటిని విడుదల చేస్తారు.

తలాపున గోదావరి ఉన్న తీర ప్రాంత రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు

రైతాంగానికి శాశ్వత సాగునీటి పరిష్కారాన్ని చూపించాలని కోరుతున్నాం

లక్ష్మణ్ కుమార్ అనే వ్యక్తి దశాబ్దాల కాలంగా ఓడిన గెలిచిన మీ మధ్యనే ఉంటున్నాడు అన్నారు.

బుగ్గర మండలంలోని యశ్వంత్ రావు పేట చెరువుతో పాటు జంగల్ నాల ప్రాజెక్టులను పునరుద్ధరిస్తే నియోజకవర్గంలోని అత్యధిక శాతం సాగుకు లబ్ధి చేకూరుతుంది పేర్కొన్నారు

ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారునికి రేషన్ కార్డు రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా సంవత్సరానికి 12000 రూపాయలు జనవరి 26 వ తారీకు నుండి ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభిస్తుందని తెలిపారు. ధర్మపురిలో గోదావరి నది ఒడ్డుకు వున్న రైతులకు సాగు నీరు అందడం లేదని. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట పైన చెక్ డ్యాములు నిర్మాణం చేపడితే జైన గ్రామంతో పాటు బీర్పూర్ మండలాల రైతులకు మేలు చేకూరుతుందని తెలిపారు.

ఈ సమావేశంలో ,జిల్లా అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి ఎస్పీ, అశోక్ కుమార్, ఏఎస్పీ భీమ్ కుమార్ , ఆర్డీవో మధు సుధను,డీఆర్డీఓ రఘు వరుణ్, డిపిఓ , మధన్ మోహన్, ఎమ్మార్వో, కృష్ణ చైతన్య , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**ధర్మపురి మండలం జైన ప్రజా పాలన గ్రామ సభలో ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ పాయింట్స్**

గోదావరి తీరప్రాంత రైతాంగానికి కష్టకాలంలో నీటిని విడుదల చేయించిన జల ప్రదాత ఉత్తంకుమార్ రెడ్డి

ఇప్పటికే అర టిఎంసి నీటిని గోదావరిలోకి వదిలారు.

మరో అర టీఎంసీ నీటిని విడుదల చేస్తారు.

తలాపున గోదావరి ఉన్న తీర ప్రాంత రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు

రైతాంగానికి శాశ్వత సాగునీటి పరిష్కారాన్ని చూపించాలని కోరుతున్నాం

లక్ష్మణ్ కుమార్ అనే వ్యక్తి దశాబ్దాల కాలంగా ఓడిన గెలిచిన మీ మధ్యనే ఉంటున్నాడు

బుగ్గర మండలంలోని యశ్వంత్ రావు పేట చెరువుతో పాటు జంగల్ నాల ప్రాజెక్టులను పునరుద్ధరిస్తే నియోజకవర్గంలోని అత్యధిక శాతం సాగుకు లబ్ధి చేకూరుతుంది









# నిరసనల మధ్య ముసాయిదా జాబితా వినిపించేశారు

-నాలుగు గ్రామాల్లో పెల్లుబికిన ప్రజాగ్రహం
-జాబితా మొత్తం ఇష్టారీతిలో జంబ్లింగ్ పద్ధతి
అంటున్న ప్రజలు
చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలంలో గత రెండు రోజుల నుండి కొనసాగుతున్న ప్రజాపాలన గ్రామసభలు మమ అనిపిస్తున్నారు. నిరసనలు, ఆక్రందనలు, ఆవేదనల నడుమ పట్టుబట్టి అధికారులు ముసాయిదా జాబితాలోని నాలుగు సంక్షేమ పథకాల జాబితాను వినిపించే ప్రయత్నం చేయడంలో అధికారులు బుధవారం రోజున సక్సెస్ సాధించారని పలువురు ఆరోపిస్తున్నారు. జాబితాలో తమకు జరిగిన అన్యాయం గురించి చెబితే సత్వర న్యాయం చేసే వాళ్ళు, పట్టించుకునే వాళ్ళు లేరని, పైగా మరోసారి దరఖాస్తులను సభా సాక్షిగా ఇవ్వమని ఉచిత సలహాలు ఇచ్చారు. అర్హులై ఉండి జాబితాలో పేర్లు రాని వారిని మరోసారి దరఖాస్తులు ఇవ్వమనడంతో ఆగ మేఘాల మీద తిరిగి మరొక్క సారి దరఖాస్తులు అందజేసి హమ్మయ్య అనుకున్నారు. కానీ దరఖాస్తులు ముట్టినట్లు ఎటువంటి రశీదులు ఇవ్వకపోవడం బాధాకరం అని అంటున్నారు. రెండో రోజు ప్రజాపాలనలో భాగంగా నవాబుపేటలో గ్రామంలో జరిగిన గ్రామసభలో అర్హత కలిగి ఉన్న వందలాది మంది ప్రజలపేర్లు జాబితాలో గల్లంతు కావడం పై ప్రశ్నించారు. ఒక దశలో సభలో గందరగోళం, అలజడి, ఆందళనను పోలీస్ శాఖ అదుపులోకి తీసుకురావడంతో పరిస్థితి సద్దుమణిగింది. సీతారాంపూర్, లంబాడిపల్లి, ముదిమాణిక్యం గ్రామాల్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలోని జాబితాలో లబ్ధిదారుల ఇంటి పేర్లు, తండ్రి, భర్త పేరు వంటివి లేకపోవడంపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక ముదిమాణిక్యం గ్రామంలో గతంలో సంక్షేమ పథకాల కోసం చేసుకున్న దరఖాస్తులను ఎక్కడో పడేశారని, కనీసం ఇప్పటి దరఖాస్తులు అయినా భద్రంగా ఉన్నాయా అని అధికారులను ప్రశ్నించారు. అప్పటి దరఖాస్తులను మళ్ళీ తిరిగి కొత్తగా తీసుకోవాలని, గ్యాస్ సబ్సిడీ, గృహ విద్యుత్ వంటి సబ్సిడీలను పొందలేక తీవ్రంగా నష్ట పోతున్నామని, చిగురుమామిడి మండలంలో మాకే ఎందుకు ఇలా జరిగిందని ముదిమాణిక్యం గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. రెండో రోజు నాలుగు గ్రామాల్లో జరిగిన సభలో ప్రభుత్వం అందించబోయే నాలుగు సంక్షేమ పథకాల్లో అర్హత ఉన్న వాళ్ళ పేర్లు రాలేదని, అనర్హుల పేర్లు ఎక్కువగా ఉన్నాయని ఆవేదన చెందారు. అసలు ఈ జాబితాలు ఎలా సిద్ధం చేశారు అని అడిగిన ప్రశ్నలకు అధికారుల వద్ద ఎటువంటి సమాధానాలు లేకపోవడం బాధాకరమని ప్రజలు అంటున్నారు. ఒక దశలో ఒక గ్రామంలో ప్రజలు విసుగు చెంది గ్రామసభ నిర్వహణను అడ్డుకునే ప్రయత్నం కూడా జరిగింది. ఆయా గ్రామాల్లో జరిగిన గ్రామసభలో స్పెషల్ ఆఫీసర్లు, పంచాయితీ కార్యదర్శులు, వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఛలో పెద్దపల్లి సభకు తరలి వెళ్లిన మాదిగ సంఘాలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో వెయ్యి గొంతుల లక్ష డప్పుల కార్యక్రమం నేపథ్యంలో ఛలో పెద్దపల్లి సభకు గోదావరిఖని ప్రధాన చౌరస్తా నుంచి మాదిగ ఐక్య వేదిక, మాదిగ మిత్ర మండలి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య, మాదిగ మిత్ర మండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటగిరి పాపయ్య ఆధ్వర్యంలో మాదిగ సంఘాలు బుధవారం భారీగా తరలి వెళ్లారు. తరలివెళ్లిన వారిలో కవ్వంపల్లి స్వామి, వడ్డెపల్లి శంకర్, పర్లపల్లి రవి, పాముకుంట్ల భాస్కర్, యాకయ్య, దాసరి ఎల్లన్న, తడగొండ నర్సయ్య, ఈదునూరి పర్వతాలు, ఈదునూరి నర్సింగ్, కాలువల సంజీవ్, బొంకూరి మధు, కాంపల్లి సతీష్, మైస రాజేష్, వడ్లూరి శ్రీనివాస్, కొట్టపల్లి దుర్గా ప్రసాద్, పల్లె బాబు, కన్నూరి ధర్మేందర్, ప్రభాకర్, రాసపల్లి రవి, కుమార్, చిలక శంకర్, శనిగరపు చంద్రశేఖర్, రేణిగుంట్ల ప్రీతం, ఎలుకపల్లి సురేష్, ఇరువురాల్ల సంతోష్, కనుకుంట్ల సమ్మయ్య, కలవల మహేందర్, మచ్చ విశ్వాస్, ఆసంపల్లి ఆనంద్ బాబు, మామిడిపల్లి శ్రీనివాస్, లావణ్య నాగరాజు, అల్లి గణేష్, నిర్మల, అజయ్, కుక్క గంగా ప్రసాద్ తదితరులున్నారు.

## ఆటో డ్రైవర్లు బాధ్యతా యుతంగా వ్యవహరించాలి

- ట్రాఫిక్ ఎస్ఐ హరి శంకర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.

ప్రయాణికులను తరలించే క్రమంలో ఆటో డ్రైవర్లు బాధ్యతా యుతంగా వ్యవహరించాలని రామగుండం ట్రాఫిక్ ఎస్ఐ హరి శంకర్ సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా గోదావరిఖని కళ్యాణ్ నగర్‌లోని ఆటో స్టాండ్ ఆటో డ్రైవర్లక్ బుధవారం ట్రాఫిక్ ఎస్ఐ హరి శంకర్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫారం ధరించాలని, ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా మెదలాలని అన్నారు. మద్యం సేవించి గానీ, ఫోన్‌లో మాట్లాడుతూ గానీ వాహనం నడపవద్దని, అతి వేగంగా, నిర్లక్ష్యంగా వాహనాలను నడిపి ప్రమాదాలకు కారకులు కావద్దని అన్నారు. ఆటో డ్రైవర్‌కు సంబంధించి పూర్తి సమాచారం ప్రయాణికులకు కనిపించేలా ప్రదర్శించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## ప్రమాదపు అంచుల్లో నవాబుపేట రైతు వేదిక

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలంలోని నవాబుపేట గ్రామ రైతు వేదిక భవనం ప్రమాదపు అంచుల్లో ఉన్న దృశ్యం బుధవారం రోజున జరిగిన ప్రజా పాలన గ్రామసభ సాక్షిగా ప్రభాతవార్తకు చిక్కడంతో క్లిక్ అనిపించడం జరిగింది. రైతు వేదిక నిర్మాణ సమయంలో పక్కనే ఉన్న గ్రామరక్షిత మంచినీటి బావి అంచున్నే రైతు వేదిక నిర్మించడం వలన ప్రస్తుతం ప్రమాదకరంగా మారింది. ఆదమరిస్తే బావిలో పడటం ఖాయమనే విధంగా మారింది. కనీసం రైతు వేదికకు బావికి మధ్యలో రైలింగ్ లేదా ఎత్తైన గోడ నిర్మాణం చేపట్టాలని గ్రామసభకు వచ్చిన గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ప్రమాదం అంచున ఉన్న రైతు వేదికను వెంటనే రక్షించాలని నవాబుపేట గ్రామస్థులు ప్రభాతవార్త ద్వారా అడుగుతున్నారు.

## సింగరేణి విటిసిలో సైబర్ క్రైమ్స్‌పై అవగాహన

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఇటీవల సైబర్ నేరగాళ్ల చేతిలో ఎక్కువగా మోసపోతున్న డిజిటల్ అరెస్ట్, జంప్డ్ డిపాజిట్ మనీ, కాస్టాప్, బిట్ కాయి, డెకత్లాన్, ఫ్రాడ్ వెస్ట్ ఇన్, వెస్టేజ్ బాధితులను అప్రమత్తం చేసేందుకు సైబర్ క్రైమ్ పోలీసు ఆధ్వర్యంలో సింగరేణి విటిసి ట్రైనింగ్ సెంటర్‌లో అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ ఏసిపివెంకట రమణ, ఇన్‌స్పెక్టర్ కృష్ణ మూర్తి మాట్లాడుతూ డిజిటల్ అరెస్ట్, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఎక్కువగా ప్రజలు మోసపోయిన, చాలా డబ్బులు పోగొట్టుకున్న డిజిటల్ అరెస్ట్‌కు సంబంధించి సైబర్ క్రైమ్ ఎలా జరుగుతుంది, ప్రజలు ఎలా మోసపోతున్నారు అనే దాని గురించి వారికి వివరించారు. అసలు డిజిటల్ అరెస్ట్ పోలీసు వారు చేయరని, ఒక వేళ అలాంటి డిజిటల్ అరెస్ట్ కాల్స్ వస్తే వాటికి ఎలా స్పందించాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే విషయాలపై వివరించారు. సైబర్ క్రైమ్ వెబ్‌సైట్, సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఇంపార్టెంట్స్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, ట్రైనింగ్ సెంటర్ యాజమాన్యం పాల్గొన్నారు.

## చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- డి 83, 86 కాలువల సాగు నీటి విడుదలపై సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



జిల్లాలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఎస్ఆర్ఎస్‌పి డి 83, 86 కాలువల సాగునీటి విడుదలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లాలో డి 83, 86 కాలువల వివరాలను అధికారులు మ్యాప్ ద్వారా కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యాసంగి పంటకు ఎస్ఆర్ఎస్‌పి ప్రాజెక్ట్ పరిధిలో డి 83, 86 కాలువల ద్వారా సాగునీరు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం సక్రమంగా జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. యాసంగి పంటకు సాగునీరు అందించేందుకు ప్రణాళికలు తయారు చేసుకున్నామని, వారం విడిచి వారం ఆన్ ఆఫ్ పద్ధతిలో ఇప్పటి వరకు రెండు తడుల నీటిని అధికారులు విడుదల చేయడం జరిగిందని, జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు మూడో తడి సాగునీటి విడుదల ఉన్నందున, చివరి ఆయకట్టు వరకు సాగునీరు వెళ్లే విధంగా నీటి పారుదల శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా నీటిపారుదల శాఖ అధికారి శ్రీనివాస్, ఈఈ ఇరిగేషన్ సుల్తానాబాద్ ప్రసాద్, ఈఈ మంథని బల్ రామయ్య, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# నేరాలు-దారుణాలు

## రెండు బైకులు ఢీ... పలువురికి గాయాలు

ప్రభాతవార్త, ఇల్లంతకుంట:

మండలంలోబుధవారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొనడముతో పలువురికి గాయాలయ్యాయి . వివరాల్లోకి వెళితే మండలంలో ని వెళ్జి పూర్ గ్రామానికి చెందిన నాగభూషణం తన బైకుపై ఇల్లంతకుంట వైపు వెళ్తుండగా, వల్లంపట్ల గ్రామానికి చెందిన గూడ సురేష్ తన భార్య మమతతో కలిసి పని ముగించుకొని ఇల్లంతకుంట నుండి వల్లంపట్ల తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా మార్గ మధ్యలో ప్రమాదానికి గురయ్యారు . తీవ్ర గాయాల పాలైన ముగ్గురిని చికిత్స నిమిత్తము అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు .

## అనారోగ్యంతో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు మృతి

గొల్లపల్లి ప్రభాతవార్త :

గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కట్ట రాజేశ్వరరావు అనారోగ్యంతో కరీంనగర్ లో ని ప్రైవేట్ ఆసుపత్రిలో మంగళవారం రాత్రి మృతి చెందారు.ఆయన మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ఉన్నత శిఖరాలకు చేర్చిన గురువు అని పలువురు గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు .

## తీవ్ర జ్వరంతో చికిత్స పొందుతూ బాలుడు మృతి

ఓదెల ప్రభాతవార్త:

తీవ్ర జ్వరంతో బాలుడు మృతి చెందిన సంఘటన ఓదెల మండలంలో చోటుచేసుకుంది కొమురె గ్రామానికి చెందిన ఊర హేమలత రవీందర్ రెడ్డి దంపతుల కుమారుడు మహేందర్ రెడ్డి 15 సంవత్సరాలు ఓదెల తెలంగాణ మోడల్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్నాడు మూడు రోజుల నుండి మహేందర్ రెడ్డి కి తీవ్ర జ్వరం రావడంతో మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు బాలుడు మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి మృతి చెందిన కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ సాగర్ రెడ్డి తోపాటు సూత్రాల రవి తదితరులు ఉన్నారు

## విద్యార్థుల ను అభినందించిన ఉపాధ్యాయులు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



ఆంగ్ల ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన పెద్దపల్లి జిల్లా స్థాయిలో నిర్వహించిన ఇంగ్లీష్ ఒలంపియాడ్ పోటీలలో మండలంలోని మల్యాల మోడల్ స్కూల్ విద్యార్థినిలు అత్యంత ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు ప్రతిభను కనబరిచిన విద్యార్థులు పి అక్షయ వి సాయి శివాని మల్యాల మోడల్ స్కూల్ లోని 9వ తరగతి విద్యార్థులు ఎంపికయ్యారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయ లు సత్యనారాయణ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మెడల్స్ ప్రశంసా పత్రంతో అభినందించారు .

## ప్రాథమిక దశలోనే టీబీ వ్యాధిని నిర్మూలించవచ్చు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

ప్రాథమిక దశలో టీబీ వ్యాధిని నిర్మూలించవచ్చని డిఎం హెచ్ఓ అన్న ప్రసన్న అన్నారు. మండలంలోని గంగారం గ్రామంలో బుధవారం టిబి వ్యాధి నిర్మూలనలో భాగంగా నిక్షయ్ శివర్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా జిల్లా వైద్యాధికారి ప్రసూన హాజరై మాట్లాడుతూ ఎవరికైనా తరమా జ్వరము, దగ్గు, ఆయాసము తదితర లక్షణాలు ఉంటే ప్రభుత్వాసుపత్రికి వచ్చి తెమడ పరీక్షలు చేయించుకోవాలి అన్నారు. టీబి వ్యాధి అయితే ప్రభుత్వాసుపత్రిలోనే ఉచితంగానే టీబి నిర్మూలన మందులు అందజేయడం జరుగుతుంది అన్నారు. టీబీ వ్యాధి వచ్చినవారికి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో మందులు ఉన్నాయి అన్నారు. గతంలో టీబీ వచ్చిన వారు మందులు వాడడం వలన పూర్తిగా రోగం నయమైంది అన్నారు. హెచ్ఈవో శ్రీనివాస్,పి.హెచ్ ఎన్. భాగ్యలక్ష్మి ,హెల్త్ సూపర్వైజర్ నీరజ, టీబి సూపర్వైజర్ శ్రీనివాస్, ఏఎన్ఎం సరిత, ఆశా వర్కర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ పథకాలు అందిస్తాం

అడిషనల్ కలెక్టర్

కోరుట్ల, ప్రభాతవార్త :



అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందిస్తామని అదనపు కలెక్టర్ బి. ఎస్. లత అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమములో భాగముగా ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా కార్యక్రమాలపై వార్డు సభలు నిర్వహించుటకు ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పట్టణంలో షెడ్యూల్ ప్రకారం వార్డు సభలు నిర్వహించడం జరుగుతుందని, ఈ సభలలో ఇందిరమ్మ ఇళ్ల జాబితా, ప్రజాపాలన కొత్త రేషన్ కార్డుల జాబితాలు వార్డు ప్రజలకు చదివి వినిపించడం జరిగిందన్నారు. పట్టణంలోని వార్డు నెం 13, 29 వార్డు సభలలో అడిషనల్ కలెక్టర్ పర్యటించారు. దరఖాస్తు చేసుకొనివారు ఆందోళన చెందకుండా ఇంకా ఎవరైన అర్హులు ఉన్నట్లయితే వారు వార్డు సభలలో పైన తెలిపిన పథకాల క్రింద దరఖాస్తులు చేసుకోవాలన్నారు. పట్టణ ప్రజలు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శిడీవీ జీవాకర్ ఆయా వార్డుల కౌన్సిలర్స్, క్లస్టర్ ఆఫీసర్స్, డిప్యూటీ డిఈ, టీపీఓ , ఏ ఈలు ,మేనేజర్ , వార్డు ఆఫీసర్స్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి బీసీ సామాజిక వర్గానికి కేటాయించాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



ఏఐసీసీ అధినేత మల్లి ఖర్జునా ఖర్గే, లోకసభ ప్రతిపక్ష నాయకుడు ఎంపీ రాహుల్ గాంధీ పార్టీపరంగా బీసీలకు అత్యధిక ప్రాధాన్యం కల్పించాలనే లక్ష్యంతో ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగనన సర్వే చేపట్టిన నేపథ్యంలో సామాజిక ఆర్థిక విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో వెనుకబడిన బీసీ సామాజిక వర్గాలకు రాజకీయ రంగంలో ప్రభుత్వం పెద్దపీట వేస్తూ పార్టీ పదవులలో వారికి సముచిత స్థానం కల్పించాలని జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కటుకం చంద్రశేఖర్ విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికలలో అటు రాష్ట్రంలో గాని ఇటు నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో గాని అత్యధిక జనాభా కలిగి పార్టీ కోసం పాటుపడ్డా బీసీలకు టికెట్లు కేటాయించకుండా నిర్లక్ష్యం చేశారని అన్నారు. ప్రస్తుతం జిల్లా డిసిసి అధ్యక్షున్ని మారుస్తున్నారన్న ఊహాగానాల నేపథ్యంలో అట్టి పదవిని స్వర్గీయ మాజీ ఎమ్మెల్యేలు కొమిరెడ్డి రాములు జ్యోతి దేవి తనయుడు, సుప్రీంకోర్టు న్యాయవాది కొమిరెడ్డి కరంచంద్ లేదా కొమిరెడ్డి విజయ్ ఆజాద్ కు ఇవ్వాలని కోరారు.

## నకిలీ వీసా ఇచ్చి మోసం చేసిన వ్యక్తికి మూడు సంవత్సరాల జైలు శిక్ష

భీమారం, ప్రభాతవార్త :

గల్ఫ్ కు పంపిస్తానని డబ్బులు తీసుకొని నకిలీ వీసా ఇచ్చి మోసం చేసిన కేసులో నిందితుడికి 3 సంవత్సరాలు జైలు శిక్ష 1000 రూపాయల జరిమాన విధించారు. మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని భీమారం మండలం రాగోజిపేట గ్రామానికి చెందిన రాపల్లి నాగేష్ కు నిజామాబాద్ జిల్లా, పిప్పరి మండలం, భీమ్ గల్ గ్రామానికి చెందిన ఎగోలము మనోజ్ కుమార్ తో దుబాయ్ లో పరిచయం ఏర్పడింది. మనోజ్ తన దగ్గర దుబాయి దేశానికి చెందిన అలికో కంపెనీకి చెందిన వీసాలు ఉన్నాయని నమ్మించి రాపల్లి నాగేష్, అదే గ్రామానికి చెందిన మరో ఆరుగురు దగ్గర ఒక్కొక్కరి దగ్గర 40,000 రూపాయల చొప్పున మొత్తం 2 లక్షల 40వేల రూపాయలు తీసుకొని నకిలీ వీసాలు అప్పగించారు. తమకు ఇచ్చిన వీసాలు నకిలీవని గమనించిన రాపల్లి నాగేష్ మేడిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా నిందితుడు ఎగోలము మనోజ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణలో భాగంగా జడ్జి పావని జుడీష్యల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోరుట్ల సాక్షులను విచారించిన అనంతరం నిందితుడు మనోజ్ కుమార్ కు 3 సంవత్సరాలు జైలు శిక్ష 1000 రూపాయల జరిమానా విధించారు. ఈ కేస్ లో ఏపీపీ గా ప్రణయ్ కుమార్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ గా ఎస్సైలు శ్యామ్ రాజ్, జు.వెంకటేశ్వర్ రావు ,దిలీప్ శి. శ్రీకాంత్ ,కోర్ట్ కానిస్టేబుల్ మహేశ్వర్, నిందితుని కి శిక్ష పడడంలో కోర్టుకు సాక్ష్యాధారాలు అందించడంలో ప్రముఖ పాత్ర వహించారు. ఈ కేస్ లో నిందితుడు కి జైలు శిక్ష పడటం లో కృషి చేసిన పోలీసు అధికారుల ను జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారు అభినందించారు.

## చెల్పూర్ పిహెచ్‌సి ని డిఎం అండ్ హెచ్‌ఓ ఆకస్మిక తనిఖీ

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

హుజూరాబాద్ మండలం చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్‌వెంకటరమణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని పలు విభాగాలను తనిఖీ చేసి సాధారణ ప్రసవాలు జరిగేలా సిబ్బంది కృషి చేయాలని అన్నారు. సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని, రోగుల సంఖ్య పెంచాలని, అందరికి నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని సూచించారు. అసంక్రమిక వ్యాధులైన బిపి, దయాబెటిస్ వ్యాధులకు సకాలంలో పరీక్షలు చేసి వైద్య చికిత్సలు అందించాలని కోరారు.

## మన్నెగూడెంలో గ్రామ సభ

భీమారం, ప్రభాతవార్త :



భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలో ప్రత్యేక అధికారి విజయ్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విజయ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని, అర్హులైన ప్రతి ఒక్కరు గ్రామసభల ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. అనంతరం గ్రామ సభలలో 4 పథకాలకు ద్వారా ఎంపిక చేయబడిన అర్హుల జాబితా గ్రామ సభలో అర్హుల పేర్లను ప్రవేశపెట్టారు. అనంతరం గ్రామ మాజీ సర్పంచ్, భీమారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి మాట్లాడుతూ ఇంకా లిస్టులో పేర్లు రాని వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసాలు పథకాలు గ్రామసభల ద్వారా ఏర్పాటు చేసిన కౌంటర్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి నిరుపేదలకు ప్రతి పథకాన్ని అందజేస్తుందని అన్నారు. అధికారులందరూ క్షేత్రస్థాయిలో అర్హులను గుర్తించి ప్రతి పథకానికి వర్తింపజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి రాజారాం, వ్యవసాయ విస్తరణ అధికారి బి సురేందర్ నాయక్ పంచాయతీ సెక్రెటరీ పూర్తి దివ్య, కరోబార్ తోగిటి సత్యం, మాజీ ప్రజా ప్రతినిధులు గౌరి భూమయ్య, తేలు నరేష్, వల్లకొండ లక్ష్మిపతి పెడిపల్ల గంగాధర్,, నర్సింగరావు, గంట గంగరాజం, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, అంగన్వాడి టీచర్లు కవిత, రమాదేవి, వినోద, సుజాత, ఆశ వర్కర్లు శ్రీలత, గంగజమున, వసంత, శకుంతల మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గుమ్లాపూర్ గ్రామంలో గ్రామ సభ

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో ప్రజా పాలనలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా డీ. శి. డీ.వీ రఘువరన్ గారు, కోరుట్ల డీ. శి. డీ. వీ రామకృష్ణ లు పాల్గొని మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని అన్నారు. ఎవరైనా అర్హులు లబ్దిదారుల లిస్ట్ లో లేకపోతే ఈ రోజు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈరోజు నుండి నాలుగు ప్రభుత్వ పథకాలు ప్రారంభం అవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామపంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్ గారు, తీ.డి సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ శాఖ అధ్యక్షుడు సంగని శంకర్, నాయకులు ఉషకోలా పరమేశ్వర్,సూరినేని అరుణ్ రావు, బైకం గంగ మల్లయ్య, మంద రంజిత్, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## రాష్ట్ర ప్రభుత్వం పనితీరు అసహనానికి గురి చేస్తుంది

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పనితీరు అసహనానికి గురి చేస్తుందని 31 వ వార్డు కౌన్సిలర్ పెండెం గణేష్ అన్నారు. పట్టణంలోని వాసవి కళ్యాణ భవనంలో జరిగిన ప్రజా పాలన వార్డు సభ కార్యక్రమంలో పెండెం గణేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ గతంలో 10 సంవత్సరాలు పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, ప్రభుత్వం అనేకసార్లు ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ అప్లికేషన్లు తీసుకుంటూ చివరికి ఒక్క రేషన్ కార్డు ఇవ్వకుండా టిఆర్ఎస్ ప్రభుత్వం కాలయాపన చేసి ప్రజలను మోసం చేసిందన్నారు. ప్రభుత్వ సంబంధిత పథకాలు ఏవి పొందాలన్నా రేషన్ కార్డ్ ప్రాథమికంగా అవసరం పడుతుందని, చిన్నపిల్లలకు ఆరోగ్య సమస్యల వల్ల ఆరోగ్యశ్రీ ఉపయోగించుకోవాలన్న రేషన్ కార్డ్ అడుగుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అర్హులైన ప్రజలందరికీ రేషన్ కార్డు మొట్టమొదటిగా అందజేసి ,అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ పురస్కార్ అవార్డు అందుకున్న రమేష్

కోరుట్ల, ప్రభాతవార్త:



ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ పురస్కార్ అవార్డు 2025తో ఒకినావా స్కూల్ ఆఫ్ కరాటే స్పోర్ట్స్ అసోసియేషన్, కోరుట్ల ఫౌండర్, కోచ్ అల్లె రమేష్ కు ఘన సత్కారం పొందారు. హైదరాబాద్‌లో భాస్కర ఆడిటోరియంలో జరిగిన మాస్టర్ కేశవ్ గౌడ్ అకాడమీ ఆధ్వర్యంలోని ఇంటర్నేషనల్ పుష్కర అవార్డుల కార్యక్రమంలో ఒకినావా స్కూల్ ఆఫ్ కరాటే స్పోర్ట్స్ అసోసియేషన్, కోరుట్ల ఫౌండర్ మరియు ఇన్స్పక్టర్ అల్లె రమేష్ ప్రతిష్ఠాత్మక అవార్డులను అందుకున్నారు. 6500 మంది పైగా శిష్యులకు ఉచిత శిక్షణ ఇచ్చినందుకు గాను మాస్టర్ కేశవ్ గౌడ్ అకాడమీ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ పురస్కార్ అవార్డు2025 తో అల్లె రమేష్ గారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సౌదీ అరేబియా, దుబాయ్, కెనడా, బంగ్లాదేశ్, శ్రీలంక, భూటాన్ దేశాల నుండి ప్రముఖ కరాటే మాస్టర్స్ పాల్గొన్నారు.

## ప్రతి నెల సాధారణ ప్రసవాలను పెంచాలి

– జిల్లా వైద్యాధికారి వెంకట రమణ

వీణవంక, ప్రభాత వార్త:



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ ప్రసవాలను పెంచాలని జిల్లా వైద్యాధికారి వెంకట రమణ సూచించారు. బుధవారం వీణవంక మండల కేంద్రములోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఉప వైద్యాధికారి చందు తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రోగుల రిజిస్టర్ ను పరిశీలించారు. అనంతరం వైద్యులు వరుణను సాధారణ ప్రసవాలతో పాటు నిరంతరం జరిగే వైద్య కార్యకలాపాలపై అడిగి తెలుసుకోవడంతో పాటు సిబ్బంది హాజరవుతున్న తీరును అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు.

# గ్రామసభల్లో గందరగోళం ప్రజా పాలన దరఖాస్తు పేరిట వసూళ్లు

అధికారులను నిలదిస్తున్న ప్రజలు

జగిత్యాల రూరల్ ప్రభాతవా ర్త:

జగిత్యాల మండలం రూరల్ గ్రామం మొరాపల్లి గ్రామంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది ఆరు గ్యారెంటీలు ఇందిరమ్మ ఇండ్లు ఏవని నిలదీసిన ప్రజలు ప్రజాపాలన గ్రామసభలో అధికారులను అడ్డుకున్న గ్రామస్థులు ఇందిరమ్మ ఇండ్ల పేరిట డబ్బులు వసూలు చేశారని ఆందోళన చేపట్టారు రహదారిపై బైఠాయించి గ్రామస్థుల ఆందోళన చేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామని దాదాపుగా ఐదు వందల మందికిపైగా గ్రామస్థుల నుండి ఇంటి గరిపట్టి కట్టించుకోవడంతో పాటు అదనంగా ఐదు వందల రూపాయలు గ్రామ సెక్రెటరీ తన సిబ్బందితో డబ్బులు వసూలు చేశారని వీటికి ఎలాంటి రసీదు ఇవ్వలేదని కొందరు ఫోన్పే ద్వారా చెల్లించామని తమ దగ్గర ఆధారాలు ఉన్నాయని గ్రామ ప్రజలు ఆరోపించారు గరిపట్టి కడితేనే ఇందిరమ్మ ఇల్లు ఆన్లైన్లో నమోదు చేస్తామని కొంతమంది గ్రామ పంచాయతీ సిబ్బంది బెదిరించారని తెలిపారు ఈ ఘటనపై స్పందించిన అధికారులు ఎవరైతే అదనంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం అదనంగా డబ్బులు వసూలు చేశారు వారిపై పూర్తి దర్యాప్తు అనంతరం అట్టి వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు

## అర్థం కాని తుది జాబితాతో అయోమయంలో ప్రజలు

- పాలకుల నిర్లక్ష్యం.. అధికారుల అలసత్వం తో రసాభాసగా మారిన గ్రామస భ

-అర్హులకు అందని పథకాలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీల పథకాలు అందులో భాగమైన రైతు భరోసా, రేషన్ కార్డుల పంపిణీ, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వే నిర్వహించి మండలాల్లోని గ్రామాల్లో పంచాయతీ ఆవరణలో గ్రామసభలు నిర్వహించి తుది జాబితా విడుదల చేశారు. కొడిమ్యాల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో బుధవారం రోజున రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించిన గ్రామసభలో సంక్షేమ పథకాలకు అర్హులైన జాబితాని సంబంధిత అధికారులు విడుదల చేశారు. ఇట్టి గ్రామ సభలో పాల్గొన్న గ్రామ ప్రజలు జాబితాలో సంక్షేమ పథకాలు అయిన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వాటిలో అర్హులైన వారికి లబ్ధి చేకూరలేదని అనర్హులైన వారి పేర్లు చేర్చారని ఇట్టి జాబితా తప్పులు తడకగా ఉందని గ్రామ ప్రజలు మండిపడ్డారు. ఇట్టి ప్రజల సమస్యని గ్రామ ప్రతిపక్ష నాయకులు ప్రజలు స్థానిక తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లగా తహసీల్దార్ రమేష్ ఇది ఇప్పటికే పూర్తి కాదని నిరంతర ప్రక్రియ అని అర్హులైన వారికి తప్పకుండా న్యాయం జరుగుతుందని జాబితాలో అనర్హులని గుర్తించి తొలగిస్తామని హామీ ఇచ్చారు. దీంతో గ్రామ సభ సామరస్యంగా ముగిసింది. ప్రభుత్వం ద్వారా చేకూరే సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరువయ్యేలా కృషి చేయకపోతే మునుముందు ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వ్యత్యాసం పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ఆర్ ఐ, పంచాయతీ సెక్రెటరీ, అధికార పార్టీ నాయకులు, ప్రతిపక్ష పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

లబ్ధిదారులు ఎంపిక నిరంతర ప్రక్రియని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న గ్రామ సభలో జగిత్యాల జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్ పాల్గొన్నారు బుధవారం రోజున జగిత్యాల రూరల్ మండలంలో నర్సింగాపూర్ గ్రామంలో జరుగుతున్న గ్రామ సభలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు.అలాగే అర్హులైన పేదవారికి ఏర్పాటు చేసిన గ్రామసభల ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. అలాగే గ్రామ సభలలో 4 పథకాలకు ద్వారా ఎంపిక చేయబడిన అర్హుల జాబితా గ్రామ సభలు అర్హుల పేర్లను ప్రవేశపెట్టారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ నాలుగు పథకాల ద్వారా అధికారులందరూ క్షేత్రస్థాయిలో సర్వే చేసి అర్హులను జాబితా ఈరోజు గ్రామసభలో ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. గ్రామసభ ఆమోదంతో అర్హత పొందిన వారికి ఈ పథకాలు వర్తింపజేయడం జరుగుతుందని తెలిపారు. ఇంకా లిస్టులో ఈ గ్రామంలో పేర్లు రాని వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని . కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా ఆత్మీయ భరోసాలు పథకాలు గ్రామసభలు ద్వారా ఏర్పాటు చేసిన కౌంటర్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలియజేశారు. క్షేత్రస్థాయిలో అర్హులను గుర్తించి ప్రతి పథకానికి వర్తింపజేయాలని ఆదేశించారు.

## సి.ఆర్.ఈ. సర్టిఫికేట్ ను అందుకున్న అట్ల స్వప్న

అట్ల స్వప్న పి.హెచ్.డి. రిసెర్చ్ స్కాలర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మనోవికాస్ నగర్ సికింద్రాబాద్ లోని జాతీయ సంస్థ ఎన్.ఐ.ఈ.పి.ఐ.డి. ఆర్.సి.ఐ. ఆధ్వర్యంలో బుధవారం మేధో వికాస వైకల్యాలు కలిగిన వ్యక్తి ప్రవర్తనలో సవరణ అనే అంశంపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమం లో ఉత్తీర్ణత సాధించిన పి.హెచ్.డి. రిసెర్చ్ స్కాలర్ అట్ల స్వప్న ఎన్.ఐ.ఈ.పి.ఐ.డి. ప్రిన్సిపాల్ గణేష్ షేర్ గారే చేతుల మీదుగా సర్టిఫికేట్ ను అందుకున్నారు. ఎన్.ఐ.ఈ.పి.ఐ.డి. ప్రత్యేక విద్యా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన నిరంతర పునరావాస విద్యా కార్యక్రమం లో పి.హెచ్.డి. రిసెర్చ్ స్కాలర్ అట్ల స్వప్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కాలర్ స్వప్న మాట్లాడుతూ పిల్లల ప్రవర్తన లో మార్పులను ముందుగానే గుర్తించి సరైన శిక్షణ ద్వారా పిల్లలకు మంచి భవిష్యత్తును అందించగలుగుతామని వికలాంగుల హక్కుల చట్టం 2016 వికలాంగులకు సమాన అవకాశాలు మరియు గౌరవప్రదమైన జీవితాలను గడపవచ్చని తెలుపుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఐ.ఈ.పి.ఐ.డి. స్పెషల్ ఎడ్యుకేటర్ సింగ్ సైని, డా కూన లలిత, డా బొరా సాయి లక్ష్మి, డా అహ్మద్ అతియా తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి ఆంగ్ల ప్రతిభ పాటవ పోటీల్లో గర్ల్స్ హై స్కూల్ విద్యార్థికి ద్వితీయ బహుమతి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇంగ్లీష్ టీచర్స్ అసోసియేషన్ నిర్వహించిన ఇంగ్లీష్ ఒలింపియాడ్ జిల్లా స్థాయి పోటీల్లో గర్ల్స్ హైస్కూల్ లో 9వ తరగతి చదువుతున్న కావ్య శ్రీ ద్వితీయ బహుమతి సాధించారు ఈ సందర్భంగా విద్యార్థిని ని పాఠశాల ఉపాధ్యాయ బృందం జ్ఞాపిక ధ్రువ పత్రం అందజేసి అభినందించారు.. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో విజయాలుసాధించి అభివృద్ధి చెందాలని విద్యార్థులు మరింత ముందుకెళ్లాలని కోరారు.. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏ. రామానుజన్..తపస్ జిల్లా అధ్యక్షుడు బోనగిరి దేవయ్య ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి జయశ్రీ శ్రీలత సారాబేగం ఉమా రాణి రాజేందర్ జుబేర్ కమలాకర్ రెడ్డి కరుణాకర్ రాధిక సత్యనారాయణ ఉమెరా బేగం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పశువైద్య కార్యాలయంలో టీఎన్జీవో క్యాలెండర్ ఆవిష్కరణ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా పశువైద్య పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో బుధవారం టీఎన్జీవో ఆధ్వర్యంలో జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ ఎల్ మనోహర్ సహాయ సంచాలకులు జిల్లా మహిళా సంక్షేమ అధికారి డాక్టర్ బోనగిరి నరేష్ చేతుల మీదుగా 20 25 నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఘనంగా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో టిఎన్జీవో అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి ఉపాధ్యక్షులు ఎలిగేట్ రవీందర్ టీఎన్జీవి ఏ అధ్యక్షులు కందుకూరి పూర్ణచందర్ ఉపాధ్యక్షులు గరిగంటి రవి కేంద్ర సంఘ నాయకులు రాజకుమార్ కార్యాలయపు పర్యవేక్షకులు అశోక్ సీనియర్ అసిస్టెంట్ శైలజ జూనియర్ అసిస్టెంట్ లు నాగరాజు రాజయ్య తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల వార్త



## లక్కీడ్రా విజేతలకు బహుమతులు మున్సిపల్ చైర్ పర్సన్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :

సంక్రాంతి పండుగ సందర్భంగా యశస్వి ఎంటర్ ప్రైసెస్ నిర్వహించిన లక్కీ డ్రాలో విజేతలకు జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ బుధవారం బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కోటగిరి శ్రీనివాస్, డాక్టర్ మోహన్ రెడ్డి, డాక్టర్ సతీష్ కుమార్ కోటగిరి యశస్వి, కోటగిరి ఆహ్వాన్, ప్రముఖ కంపెనీల మేనేజర్స్, మరియు వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమన్వయ కమిటీ సమావేశం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త

జగిత్యాల మండలం రూరల్ కన్నాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమన్వయ కమిటీలో సమావేశంలో పాల్గొన్న జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మళ్లీ తిరిగి కెసిఆర్ ని సీఎం అయ్యేవరకు అందరూ కలిసి పనిచేయాలని కార్యకర్తలకు ఏ సమస్యలు ఉన్న నేను అండగా ఉంటా అని తెలిపారు ఈ కార్యక్రమంలో రూరల్ మండలం అధ్యక్షుడు ఆనంద్ రావు మండల సీనియర్ నాయకులు కమలాకర్ రావు గంగారెడ్డి యూత్ నాయకులు వేణు శరత్ సృజన్ మురళీ ప్రభు ప్రశాంత్ మహిళలు సింధు ప్రియ గౌతమి లక్ష్మి బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## చికిత్స నిమిత్తం బాధిత కుటుంబానికి ఎల్వోసీ అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ సంఘం పల్లి గ్రామానికి చెందిన ముక్కెర రాజ్ కుమార్ బ్రెయిన్ ట్యూమర్ తో బాధపడుతూ చికిత్స చేసుకొనే ఆర్థిక పరిస్థితి లేక ఇబ్బంది పడుతూ ఉండగా స్థానిక నాయకులు సమస్యను ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా సీఎం సహాయనిది ద్వారా రెండు లక్షల యాభై వేల రూపాయలు విలువగల ఎల్ఓసి నీ రాజ్ కుమార్ కుటుంబ సభ్యులకు జగిత్యాల లో అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వెంట మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ నాయకులు బాల ముకుందం మాజీసర్పంచులు మల్లయ్యా అంజన్న గొడిసెల గంగాధర్ రాజేశ్వర్ రెడ్డి మాజీ పాక్స్ చైర్మన్ నారాయణ రెడ్డి నాయకులు తదితరులు ఉన్నారు

## వెటర్నరీ డాక్టర్స్ డైరీ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ వెటర్నరీ డాక్టర్స్ డైరీ 2025 ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా పశువైద్య పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ ఎస్ ఎల్ మనోహర్, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ భోనగిరి నరేష్, జగిత్యాల జిల్లా వెటర్నరీ డాక్టర్స్ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్, జనరల్ సెక్రెటరీ డాక్టర్ అచ్చె శ్రీనివాస్, రాష్ట్ర వెటర్నరీ డాక్టర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు డాక్టర్ బద్దం రాజేందర్ రెడ్డి, వెటర్నరీ డాక్టర్స్ సంతోష్ పాల్గొన్నారు

# సూరమ్మ ప్రాజెక్టు పనులను పరిశీలించిన మంత్రులు

కథలాపూర్ ప్రభాతవార్త:



కథలాపూర్ మండలం కలిగోట గ్రామ శివారులో నిర్మించబడుతున్న సూరమ్మ ప్రాజెక్టు పనులను బుధవారం రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస తో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు గురించి మంత్రులకు వివరించారు గత ప్రభుత్వ హయాంలో ప్రతినెల 22వ తేదీన సురుమ ప్రాజెక్టుపై నిరసన కార్యక్రమాలు చేపట్టామని ఇప్పటికి 37 సార్లు అయినాయని ఇప్పుడు ఈరోజు కూడా 22వ తేదీన మంత్రులు సూరమ్మ ప్రాజెక్టు పనుల పరిశీలనకు రావడం సంతోషదాయకమన్నారు ఈ ప్రాజెక్టు ను ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందర్శించారని ముఖ్యమంత్రి ఇచ్చిన తొలి జాబితాలో ఈ ప్రాజెక్టు నిర్మాణం పనులు కూడా పూర్తి చేయాలని సూచించారని అన్నారు భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సందర్శించడం రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సందర్శించడం కూడా ఆనందదాయకమన్నారు భారీ నీటిపారుదల శాఖ మంత్రి ప్రాజెక్టు నిర్మాణానికి సరిపడా నిధులను మంజూరు చేయాలని కుడి ఎడమ కాలువల రైతులు కూడా తమ భూమిని ఇచ్చారని వాటి కూడా నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో పలు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు మండల నాయకులు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కాయితి నాగరాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అజీమ్, జగిత్యాల జిల్లా మునురు కాపు సంఘం అధ్యక్షులు చదలు సత్యనారాయణ పిసిసి సభ్యులు తొట్లఅంజయ్య నాయకులు పులి హరి ప్రసాద్ వెలిశాల సత్యనారాయణ కల్లెడ గంగాధర్ ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామ సభలలో దరఖాస్తుల స్వీకరణ

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. బుధవారం మండలంలోని కేశపూర్, వర్షకొండ, గ్రామాలలో ప్రజా పాలన గ్రామ సభలు అధికారులు నిర్వహించారు. ప్రజాపాలన గ్రామ సభలలో చదివిన జాబితాలో వివిధ పథకాల కింద పేర్లు నమోదు కాని, అర్హులు మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని అధికారులు సూచించారు. దరఖాస్తు దారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, తహసిల్దార్ ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్, వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాసాభసగా రాఘవపేటలో గ్రామ సభ

మల్లాపూర్, ప్రభాతవార్త:



మల్లాపూర్ మండలంలోని రాఘవపేట గ్రామంలో బుధవారం రోజున వెంకటేశ్వర కళ్యాణ మండపంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామ కార్యదర్శి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభకి గ్రామ స్పెషల్ ఆఫీసర్ దిబీవీ రామ్మోహన్, డిప్యుటీ తాసిల్దార్, ఏఈవో అనిలు లు హాజరయ్యారు. గ్రామ సభలో భాగంగా నాలుగు పథకాల గురించి వివరిస్తూ అర్హులైన వారి జాబితాని చదివి వినిపించగా పలువురు గ్రామ ప్రజలు మాకు గుంట భూమి కూడా లేదు మరి మా పేరెందుకు రాలేదని అధికారులని ప్రశ్నించగా మాకు ప్రభుత్వం నుండి వచ్చిన జాబితాని మాత్రమే చదివాము. దింట్లో రాని వారు మళ్ళీ దరఖాస్తు చేసుకోండి అని అధికారులు చెప్పడంతో పలువురు గ్రామస్తులు లేచి అర్హులైన వారందరి పేర్లు ఎందుకు రాలేదని ప్రశ్నించడంతో అధికారులు మాకు తెలది అంటూ సమాధానం ఇవ్వడంతో ఎన్ని సార్లు దరఖాస్తు ఇవ్వాలని సామాన్య ప్రజలని ఎందుకు ఇబ్బంది కి గురి చేస్తున్నారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో సభ రాసాభసగా మారింది దింతో అధికారులు గ్రామ సభ పూర్తి కాకుండానే మధ్యలోనే వివరణ ఇవ్వకుండా మళ్ళీ దరఖాస్తు చేసుకోండి అంటూ లేచి గ్రామసభని నిలిపి వేశారు.

## బుర్ర శేఖర్ గౌడ్ కి ఘన సన్మానం

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



నూతనంగా ఎన్నికైన వేములవాడ అర్బన్ మండల అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్‌ని బుధవారం చీర్లవంచ గ్రామ బీజేపీ నాయకులు కలిసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కట్ట శ్రీకాంత్, బీరెడ్డి శ్రీనివాసరెడ్డి, తమ్మిశెట్టి బాలకృష్ణ, జక్కుల మధు, బోనాల రాజమల్లు, సొల్లు దేవేందర్, సుధగోని సాయికృష్ణ లు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా బొమ్మల కొలువు

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఇల్లందు క్లబ్‌లో ఏరియా లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ అధ్యక్షతన బుధవారం బొమ్మల కొలువును అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సింగరేణి సిఅండ్ఎండి సతీమణి శారద బలారం, డైరెక్టర్ ఇఅండ్ఎం ఆపరేషన్స్ డి.సత్యనారాయణ రావు, వారి సతీమణి హరిణి, డైరెక్టర్ పిపి సతీమణి సునీత వెంకటేశ్వర్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కొబ్బరి కాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా

ముఖ్య అతిథులు డైరెక్టర్ క్యాంప్ ఆఫీస్ నుంచి ఎడ్ల బండి మీద వచ్చారు. మొదట గణపతి పూజ చేసి ప్రారంభించి, పాలు పొంగించి వేడుకలను నిర్వహించారు. అలాగే బొమ్మల కొలువులో గణపతి దేవునికి మంగళ హారతులు ఇచ్చి అందరి మీద కరుణ కటాక్షలు ఉండాలని కోరారు. ప్రతి ఏటా నిర్వహించే బొమ్మల కొలువు ఎంతో రమ్యంగా ఉంటుందని, ఇక్కడి వాతావరణం చూడ చక్కని దృశ్యాలతో ఆకట్టుకునేలా ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా లేడీస్ క్లబ్ సభ్యులు చేసి సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిఎంలు లలిత్ కుమార్, వెంకటయ్య, కార్పొరేట్ సేఫ్టీ జిఎం సతీమణి చింతల లక్ష్మి శ్రీనివాస్, ఆర్జీ 1, 2, 3 జిఎంల సతీమణులు వనజ, అలివేణి, గీతా, విజయ లక్ష్మి, లలిత, వాణి, లేడీస్ క్లబ్ సభ్యులు చిలక లక్ష్మి, కవిత, తార, విజయ, శ్రీవాణి, హేమ, కల్యాణి, లేడీస్ క్లబ్ సభ్యులున్నారు.

## అత్యవసర సమయాల్లో ప్రజలను కాపాడాలి

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:



ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసర సేవల కోసం ప్రజలు ముందుండాలని స్థానిక ఎస్సై శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు . స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రం లోని పెట్రోల్ బంకులు, హోటల్లు, పంక్చర్ షాపులలో రోడ్డు భద్రత ,ట్రాఫిక్ గూర్చి అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు రోడ్డు వైపు ఉండే పంక్చర్ షాపులు , పెట్రోల్ బ్యాంకులు , హోటల్స్ వారే ముందుంటారని ,ముందుండాలని పేర్కొన్నారు . ప్రతి ఒక్కరికి సిపిఆర్ గురించి మరియు అత్యవసర సమయంలో చేయవలసిన ప్రాథమిక చికిత్స గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పెట్రోల్ బంక్ సిబ్బంది, పంక్చర్ షాపు , హోటల్ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు .

# మెట్‌పల్లి వార్త

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి నర్సింగరావు

మెట్ పల్లి,ప్రభాతవార్త:



అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడటమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. పట్టణ మున్సిపాలిటీ పరిదిలో పలు వార్డులలో జరుగుతున్న ప్రజాపాలన గ్రామ సభల్లో బుధవారం నర్సింగరావు పాల్గొన్నారు. గ్రామసభల్లో రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల,తదితర దరఖాస్తు స్వీకరణ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న నూతన రేషన్ కార్డులు ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమం అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరాలనే ఉద్దేశంతో ప్రజల వద్ద గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ వార్డుల కౌన్సిలర్ లు,పట్టణ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్, గాజ రాజారెడ్డి, సంతోష్ రెడ్డి, రవి సాయిరెడ్డి, మహేందర్ తదిటారులు పాల్గొన్నారు .

## ఐఎంఏ అధ్యక్షుడికి సన్మానం

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో బుధవారం ఇండియన్ మెడికల్ కౌన్సిల్ అసోసియేషన్ రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన డాక్టర్ గంగ సాగర్ ను బుధవారం మర్యాదపూర్వకంగా బీసీ సంక్షేమ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి బొమ్మన శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైద్య నిపుణులుగా ఉన్నత స్థాయికి ఎదుగుతూ ఆర్థికంగా లోబడిన వారికి ఉచిత వైద్యాన్ని ఇస్తున్న గంగాసాగర్ ను ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మెన శంకర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల వెంకటేశ్వర్లు నర్సింగారావు జాప నారాయణ సదానందం ప్రతాప్ జావీద్ గట్టయ్య సత్యనారాయణ రాజు చిన్నయ్య బండి నాగరాజు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



పట్టణంలోని లబ్ధిదారులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ అన్నారు. పట్టణంలోని పలు వార్డులలో ప్రజా సంక్షేమ వార్డు సభలను ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులందరూ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందేలా నిరంతర ప్రక్రియగా దరఖాస్తు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల పంపిణీ దరఖాస్తులను తీసుకోవడం జరుగుతుందన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమాలను పారదర్శకంగా అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ స్వరూప, మున్సిపల్ కమిషనర్ లావణ్య అధికారులు వార్డ్ కౌన్సిలర్లు పాల్గొన్నారు

# జిల్లాలో ప్రయాణికుల సురక్షిత,భద్రత కోసం అభయ యాఫ్

**జిల్లా ఎస్పీ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



ప్రయాణికుల సురక్షిత,భద్రత కోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న ప్యాసింజర్ వాహనాలకు అభయ యాప్ క్యూఆర్ కోడ్ ని అనుసంధానం చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు . మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అభయ యాప్ క్యూఆర్ కోడ్ 800 ఆటోలకు అంటించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మొదటి దశలో 4000 వాహనాలకు అనుసంధానం చేయడం జరిగిందని, రెండవ దశలో కొత్తగా 800 వాహనాలకు అభయ యాప్ క్యూఆర్ కోడ్ ని అనుసంధానం చేయడంతో పాటు అభయ యాప్ తో వాహనాల డ్రైవర్లకు 50 రూపాయలతో యాక్సిడెంట్ డెత్ కు లక్ష రూపాయల ఇన్సూరెన్స్ వచ్చేలా ఒక సంస్థతో అనుసంధానం చేసి ప్రమాద భీమా పత్రాలు అందించడం జరిగిందని అన్నారు. వివిధ ప్రాంతాల నుండి జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ పట్టణంతో పాటు వివిధ ప్రాంతాలకు అనునిత్యం వేలాది మంది ప్రయాణికులు వస్తారని వారి రక్షణ దృష్ట్యా జిల్లాలో మొదట దశలో 4000 ప్యాసింజర్ వాహనాలకు అభయ యాప్ మై ఆటో సేఫ్ అనే క్యూఆర్ కోడ్ అనుసంధానం చేయడం జరిగిందన్నారు . ఆటోలో ప్రయాణించినప్పుడు ఏదైనా సమస్య అనుకుంటే క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం వల్ల ఎమర్జెన్సీ కంప్లైంట్ ఆప్షన్స్ రావడం జరుగుతుందన్నారు.ఎమర్జెన్సీ కాల్ లేదా టెక్స్ట్ రూపంలో స్పందించినప్పుడు ప్రయాణికులు ప్రయాణిస్తున్న ప్యాసింజర్ వాహనం యొక్క లైవ్ లొకేషన్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ కి వెళ్తుంది అన్నారు. ఆటోలో ఎక్కినప్పటి నుండి దిగేంతవరకు కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా మానిటర్ చేయడం జరుగుతుంది. కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా సమీపంలో ఉన్న పోలీసులు అక్కడికి చేరుకొని తగు రక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఆటోలో ఎక్కిన మహిళలు ప్యాసింజర్లు ఆటో ఎక్కే ముందు క్యూఆర్ కోడ్ స్కాన్ చేసుకోవాలి ఆటో డ్రైవర్ వివరాలు నెంబర్ తో యుక్తంగా వస్తాయి ఆటోలో ఏదైనా విలువైన వస్తువులు మరిచిపోతే వెంటనే ఆటోను ట్రేస్ అవుట్ చేయడం జరుగుతుందన్నారు.గతంలో ఆటో డ్రైవర్ ఏదైనా పోలీస్ కేసులో ఇన్వాల్వ్మెంట్ అయి ఉంటే క్యూఆర్ కోడ్ స్కాన్ చేయగానే థిస్ ఆటో నాట్ సేఫ్ అనే రెడ్ సిగ్నల్ వస్తుంది అన్నారు.ఆటో డ్రైవర్లు ఏదైనా నేరాలకు పాల్పడిన చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన సిసి కెమెరాల ద్వారా కూడా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు ఈ కార్యక్రమంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,సి.ఐ కృష్ణ, ట్రాఫిక్ ఎస్.ఐ లు రాజు, రమేష్, అభయ యాప్ సృష్టి కర్త అభిచరన్ ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## జిల్లా విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి ఎంపిక

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:



బీసీ జాతీయ సంక్షేమ సంఘం విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నాగ సముద్రాల సంతోష్ ను బుధవారం నియమించారు . బీసీ జాతీయ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మేకల పరశురాం , విద్యార్థి విభాగం అధ్యక్షులు కాసర్ల అరుణ్ కుమార్ నియామక పత్రాన్ని అందించారు . ఈ సందర్భంగా నాగసముద్రాల సంతోష్ మాట్లాడుతూ బిసి ల అభ్యున్నతి, బిసి విద్యార్థుల కోసం నిరంతరం పని చేస్తానని, నాపై పెట్టుకున్న విశ్వాసాన్ని నిలుపుకుంటానని పేర్కొన్నారు . బిసి విద్యార్థుల సంక్షేమం,హక్కుల పరిరక్షణే ద్యేయంగా పని చేస్తానని తెలిపారు .ఈ కార్యక్రమంలో బిసి జాతీయ సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్ , వేములవాడ అర్బన్ మండల కార్యదర్శి సామల రమేష్ , వీర్నపల్లి మండల అధ్యక్షులు పరమల్ల పర్శరాములు , సంక్షేమ సంఘం మండల ఉపాధ్యక్షులు శీర్ల శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి పొన్నం దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు .

## రెండు బైకులు ఢీ...పలువురికి గాయాలు

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:

మండలంలోబుధవారం రెండు ద్విచక్ర వాహనాలు డీ కొనడముతో పలువురికి గాయాలయ్యాయి . వివరాల్లోకి వెళితే మండలంలో ని వెల్జి పూర్ గ్రామానికి చెందిన నాగభూషణం తన బైకుపై ఇల్లంతకుంట వైపు వెళ్తుండగా , వల్లంపట్ల గ్రామానికి చెందిన గూడ సురేష్ తన భార్య మమతతో కలిసి పని ముగించుకొని ఇల్లంతకుంట నుండి వల్లంపట్ల తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా మార్గ మధ్యలో ప్రమాదానికి గురయ్యారు . తీవ్ర గాయాల పాలైన ముగ్గురిని చికిత్స నిమిత్తము అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు

## దహన సంస్కారాల కోసం నగదు అందజేత

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:



మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలోఅనారోగ్య కారణాలతో మరణించిన వ్యక్తి దహన సంస్కారాల కోసం మాజీ సర్పంచ్ జితేందర్ గౌడ్ బుధవారం నగదు అందించారు . గ్రామనికి చెందిన కూర సత్తయ్య మరణించగా తక్షణ సహాయం క్రింద 5 వేల రూపాయల నగదు మృతుని కుటుంబ సభ్యులకు అందించారు . నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడముతో కనీసం మృతుని దహన సంస్కారాలకు కూడా డబ్బులు లేని పరిస్థితిని గమనించిన జితేందర్ గౌడ్ వారి కుటుంబ సభ్యులకు అందించారు . గ్రామ ప్రజలు ఎలాంటి ఆపదలో ఉన్న తోచిన సాయం చేయడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు

## మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్ గ్రామంలో బుధవారం హనుమాన్ రెడ్డి సంఘం భవనంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారిచే వైద్య శిబిరాన్ని స్నేహ సోషల్ సేవా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి పూజం భూమరాజం ఆధ్వర్యంలో నిర్వహించారు. పలువురు గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కొన్ని వ్యాధులను గుర్తించి ప్రతిమ ఆస్పత్రికి వెళ్లాలని సూచించారు. వైద్య శిబిరంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ, ఫ్యాక్స్ డైరెక్టర్ రాగుల అంజిరెడ్డి, గంజి ప్రసాద్, కొలకాని సతీష్ , మాజీ ఎంపీటీసీ మేర్గు నాగభూషణం, కామిడి సదాశివరెడ్డి లతోపాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు నగదు ప్రోత్సాహం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



రాష్ట్రస్థాయి ట్రయల్స్ లో ఎంపికై హైదరాబాదులో జరిగే లీగ్ మ్యాచ్ లో పాల్గొంటున్న గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన యువ క్రీడాకారులు మారుపాక శ్రీకర్, సాయిబు గారి కాంత్ గౌడ్ లు పాల్గొంటుండగా వారికి ఆర్థిక సహాయంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్ తన వంతు ప్రోత్సాహంగా రూ. 5 నగదును బుధవారం అందజేశారు. క్రీడాకారులకు అన్ని రకాల అండదండలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో ఎస్టీసెల్ మండలాధ్యక్షుడు అజ్మీర భాస్కర్, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు గౌరనేని ప్రసాద్ రావు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి క్రీడా పోటీలకు ఆహ్వానం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలోని వివేకానంద మినీ స్టేడియంలో జిల్లాస్థాయి స్పోర్ట్స్ మీట్ ఈ నెల 24 నుండి 25 వరకు నిర్వహించడం జరుగుతున్నది వాలంటరీ మారం గణేష్ తెలిపారు ఈ క్రీడల్లో పాల్గొనే యువతి యువకుల వయసు 18 నుండి 30 లోపు ఉండాలని, ఈ స్పోర్ట్స్ మీట్లో భాగంగా, వాలీబాల్, కబడ్డీ, బ్యాట్మెంటన్, షాట్ పుట్, రన్నింగ్ రేస్, ఈవెంట్స్ నిర్వహించబడుననీ తెలిపారు.




## మండల జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియామకం

**మండల అధ్యక్షులు పర్మాల మల్లేశ్ యాదవ్**

వీర్నపల్లి ప్రభాత వార్త :



జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మేకల పరుశురాం గారి ఆధ్వర్యంలో మండల కమిటీ ఎన్నుకోవడం జరుగుతుంది. వీర్నపల్లి మండల అధ్యక్షుడుగా పరమల్ల మల్లేశం యాదవ్, ఉపాధ్యక్షులుగా శీర్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పొన్నం దేవరాజ్, విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నాగ సముద్రాల సంతోష్, నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్,జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు కాసర్ల అరుణ్ కుమార్, అర్బన్ మండల కార్యదర్శి సామల రమేష్, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో రోబోటిక్స్ శిక్షణ తరగతులు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో రోబోటిక్స్ శిక్షణ తరగతులను సోహం అకాడమీ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఏడు ప్రభుత్వ పాఠశాలల నుండి 873 విద్యార్థులకు శిక్షణ తరగతులను నిర్వహించారు. రోబోటిక్స్ ప్రాథమిక సూత్రాలను బోధించారు. రోబోటిక్ శిక్షణ సర్టిఫికెట్ అందజేశారు. సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడమే కాకుండా భవిష్యత్తులో సాంకేతికతలో ఆవిష్కరణల వైపు నడిపించడమే మా ప్రధాన లక్ష్యం అన్నారు.

## కేటీఆర్ ని కలిసిన సిరిసిల్ల గంగపుత్ర సంఘ నాయకులు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

సిరిసిల్ల గంగపుత్ర సంఘ నాయకులు బుధవారం హైదరాబాదులో సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ను కలిశారు. ఈ నెల 29వ తేదీ బుధవారం సిరిసిల్లలో జరగబోయే గంగమ్మ కళ్యాణోత్సవం ఆహ్వాన పత్రికను హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని తెలంగాణా భవన్ లో రాష్ట్ర బి.ఆర్.యస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారకరామారావు అందజేశారు.రాష్ట్ర ఫిషరీష్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ , రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ కావూరి వెంకటేష్ , ముషీరాబాద్ లీలితి ముఠా గోపాల్ , రాష్ట్ర నాయకులు గౌటే గణేష్, సుదర్శన్, రాష్ట్ర మహిళా అద్యక్షురాలు తిరీ స్వరూప ల కు గంగాభవాని కళ్యాణోత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల గంగపుత్ర సంఘం అధ్యక్షులు ముదారి రాజు (చిన్న)సంఘం సెక్రెటరీ గడప లక్ష్మణ్ గంగపుత్ర సంఘం సొసైటీ అధ్యక్షులు వంగల రాజనర్సు గంగపుత్ర సంఘం మాజీ ఉపాధ్యక్షులు వంగళ నరేష్,గడప చింటూ మాజీ క్యాషియర్ గడప భాస్కర్,కూర శ్రీధర్ మాజీ సెక్రెటరీ గడప ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



# 40 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు

**ఇక కార్డుల జారీ నిరంతర ప్రక్రియ**
**అర్హత కలిగిన వారందరికీ పథకాలు వర్తింపు**
**రేణికుంట గ్రామసభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**





**తిమ్మాపూర్, ప్రభాత వార్త :** రాష్ట్ర వ్యాప్తంగా 40 లక్షల మందికి రేషన్ కార్డులు అందించనున్నట్లు రాష్ట్ర పౌరస రఫరాలశాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాల కోసం లబ్ధిదారు లను గుర్తించేందుకు తిమ్మాపూర్ మండలం రేణికుంట లో బుధవారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వం పల్లి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన గ్రామసభకు బీసీ సంక్షేమం, రవాణాశాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం 40 వేల వరకు రేషన్ కార్డులు ఇవ్వగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 13 నెలలకే 40 లక్షల మందికి రేషన్ కార్డులు ఇచ్చేందుకు పూర్తిస్థాయిలో సన్నాహాలు చేసిందన్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థను పటిష్టపర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకున్నదని, అందులో భాగంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతోపాటు మంత్రులంతా కలిసి ప్రజాపంపిణీ విధానంలో ప్రజలకు మరింత మేలు చేకూర్చాలని నిర్ణయించడం జరిగిందని, అందుకు అనుగుణంగా మార్పులకు శ్రీకారం చుట్టామని ఆయన వివరించారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసా, కొత్త రేషన్‌కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద అర్హత కలిగిన ప్రతి ఒక్కరి లబ్ధిచేకూర్చాలన్నదే ప్రభు త్వ లక్ష్యమని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గ్రామసభల్లో వెల్లడించే జాబితాల్లో పేర్లు లేని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఆయా పథకాల కోసం మళ్లీ పేర్లు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజాపాలన, ప్రజావాణి, ఈసేవా కేంద్రాల్లో నమోదు చేసుకున్న దరఖాస్తులను కూడా అధికారులు పరిశీలిస్తా రన్నారు. పాత రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులకు అవకాశం కల్పిస్తామన్నారు. రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ నిరంతరం సాగుతుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. తాము అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులు ఇస్తామని విస్పష్టం చేశారు. రేషన్ కార్డుల ప్రక్రియ పూర్తి కాగానే ప్రతీ వ్యక్తికి 6కిలోల సన్నబియ్యం ఇవ్వబోతున్నామని ప్రకటించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తినడానికి పనికి బియ్యాన్ని పేదలకు అందించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అలా కాకుండా నాణ్యమైన సన్న బియ్యాన్ని ఇస్తుందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమిలేని వ్యవసాయ కూలీలకు ఏడాదికి 12వేల రూపాయలు అందించనున్నామని, వ్యవసాయ కూలీలను ఆదుకునే ఇలాంటి పథకం తెలంగాణలో తప్ప స్వతంత్ర భారతంలో మరెక్కడా లేదని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు. మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న నాలుగు ప్రతిష్టాత్మకంగా పథకాల కింద అర్హులందరికీ లబ్ధి చేకూరుస్తామన్నారు. ఆయా పథకాల కింద దరఖాస్తు చేసుకున్న వారు పేర్లు లేవని ఆందోళన చెందవద్దని, మళ్లీ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ గ్రామసభలో రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణాశాఖామంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జీ వెలిచాల రాజేందర్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, ఉపాధ్యక్షుడు తమ్మనవేని రాములు యాదవ్, కరుణాకర్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎలుక రాజు ఎస్ ఎల్ గౌడ్, మాచర్ల అంజయ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత బ్యానర్ల ఆవిష్కరణ

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా రోడ్డు భద్రతకు సంబంధించిన బ్యానర్లు, పోస్టర్లను ఆవిష్కరించారు. తిమ్మాపూర్ మండలంలోని రేణికుంట గ్రామ సభకు హాజరైన మంత్రి బుధవారం ఈ బ్యానర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా ప్రమాణాలను పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైన్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్, డిటిఓ శ్రీకాంత్ చక్రవర్తి, ఎంవిఐ రవికుమార్ పాల్గొన్నారు.

## ప్రధాన రహదారిపై మృతదేహంతో ధర్నా



**మానకొండూరు ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాఘవ పూర్ గ్రామానికి చెందిన ఊర డి ఎల్లయ్య (37) వ్యక్తి రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై చికిత్స పొందుతూ బుధవారం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో మృతి చెందాడు. గ్రామస్తులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 17న మృతుడు ఎల్లయ్య తన బైక్ పై రాఘవపూర్ నుండి వెళ్తుండగా కారు ఢీకొనడంతో తీవ్ర గాయాల య్యాయి. చికిత్స నిమిత్తం కరీంనగర్ హాస్పిటల్ తరలించగా ఎల్లయ్య ఆరోగ్యం పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించా రు. చికిత్స పొందుతూ మృతి చెందడంతో కుటుంబ సభ్యులు మృతదేహం తో మానకొండూర్ జమ్మికుంట ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టి తమ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడడంతో ధర్నాను విరమింప చేశారు. దీంతో అరగంట పాటు వాహనాలు ఇరువైపులా నిలిచిపోవడంతో ప్రయాణికులకు ఇబ్బంది పడ్డారు. బాధిత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు సీఐ లక్ష్మీనారాయణ తెలిపారు.

## విద్యార్థులకు జామెట్రిక్ బాక్సుల వితర



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** ప్రభుత్వ పురాతన ఉన్నత పాఠశాల కరీంనగర్ లో బుధవారం తొమ్మిదవ, పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పానుగంటి కనిష్క జన్మదినం సందర్భంగా 65 మందికి జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్ జామెట్రిక్ బాక్సుల వితరణ చేసారు. గత 12 సంవత్సరాలుగా స్వచ్ఛంద సంస్థను నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న వారికి చేయూత అందిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు షేక్ చాంద్, ఉపాధ్యాయుడు జూపల్లి జగదీశ్వర్ రావు, తవుటు లింగారెడ్డి ,మ్యాడారపు వసుందర, జక్కు కృష్ణమూర్తి గౌడ్ , అనసూరి నటరాజు, మాలోతు ప్రవీణ్, పోలోజు పద్మజ, కోట మాధురి, పల్లె తిరుపతి రెడ్డి, జేరిపోతుల దివాకర్, ఫయాజ్ ఆలీ, సూర్యనారాయణ రెడ్డి, శివాజీ, రాజు, హరికృష్ణ, ఠాగూర్, సంపత్, సునంద బాలయ్య, సునంద, ఆనందం, తిరుపతి, ప్రకాష్, పవన్, రఘు, రజిత తదితరులు పాల్గొన్నారు..

## బహుమతుల పంపిణీ

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులకు నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు బుధవారం కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి బహుమతులు అందజేశారు. కోవిడ్ తర్వాత వైద్య ఆరోగ్యశాఖలో మొదటిసారిగా క్రీడా పోటీలు నిర్వహించినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ వీరారెడ్డి తెలిపారు. ఉద్యోగులకు రంగోలి, క్యారం, చెస్, టెన్నికాయిడ్, క్రికెట్, షటిల్ తో పాటు ఫన్ గేమ్స్ నిర్వహించినట్లు తెలిపారు. పోటీల్లో డాక్టర్లు, నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, పారామెడికల్ స్టాఫ్ పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంవో నవీనా, డిప్యూటీ సివిల్ సర్జన్ రవి ప్రకాష్ రెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ హరికృష్ణ రెడ్డి పాల్గొన్నారు.

## పలు గ్రామాలలో నాలుగు ప్రభుత్వ పథకాల గ్రామసభలు



**శంకరపట్నం, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాల కోసం లబ్ధిదారు లను గుర్తించేందుకు బుధవారం శంకరపట్నం మండల కేంద్రం తోపాటు కన్నాపూర్, ధర్మారం, చింతలపల్లి, మక్త ప్రజా పాలనలో భాగంగా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఆయా గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు తహసిల్దార్ బత్తుల భాస్కర్ ఎంపీడీవో, కృష్ణ ప్రసాద్ హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసా, కొత్త రేషన్‌కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అందుతాయి అన్నారు. అర్హుల జాబితాలో రాణి పేర్లను మళ్లీ పేర్లు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజావాణి, ప్రజా పాలనలో గాని ఈసేవా కేంద్రాల్లో పేర్లను నమోదు చేసుకున్న దరఖాస్తులను అధికారులు పరిశీలిస్తారన్నారు. పాత రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులకు అవకాశం కల్పిస్తామన్నారు. ప్రభుత్వం చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాలను అర్హులకు తప్పకుండా అందుతున్నాయి అన్నారు. నాలుగు పథకాల కింద దరఖాస్తు చేసుకున్న వారు పేర్లు లేవని ఆందోళన చెందవద్దని, మళ్లీ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో గ్రామస్తులకు నిజమైన అర్హులను ప్రభుత్వ అధికారులు గుర్తించలేదని అర్హులు పథకాలు కోల్పోతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. నిజమైన అర్హులను గుర్తించి ప్రభుత్వం పథకాలను అందే విధంగా చేయాలని గ్రామస్తులు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

### సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** నగరంలోని 54,60 డివిజన్లలో ప్రజాపాలన సభల్లో బుధవారం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. సభల్లో స్వయంగా సుడా చైర్మన్ లబ్ది దారుల నుండి దరఖాస్తులు తీసుకొని వారి అనుమానాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన లబ్దిదారులందరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వటమే లక్ష్యంగా ప్రభుత్వం చిత్తశుద్దితో పని చేస్తుందన్నారు. అధికారులు ప్రకటించిన లిస్టులో పేరు లేకపోతే రానట్టు కాదని మళ్లీ ఇప్పుడు దరఖాస్తు చేసుకున్న గాని వార్డు అధికారికి గాని మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నాగాని పరిశీలించి అర్హులందరికీ ఇవ్వడం జరుగుతుందని నరేందర్ రెడ్డి అన్నారు. పదేళ్లలో ఒక్క ఇల్లు ఇవ్వకుండా ఒక్క రేషన్ కార్డు ఇవ్వకుండా ఏముఖం పెట్టుకొని పని చేసే ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ నాయకులు విమర్శిస్తున్నారని ప్రశ్నించారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరినీ ఈ ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో



టిపిఎస్ తేజస్విని, వార్డు అధికారులు మోసిన్, శ్రీనివాస్, ఎండి తాజ్, కార్పొరేటర్లు ఇర్ఫాన్ తహెర్, వాల రమణారావు, కలిమొద్దిన్, పెద్దిగారి తిరుపతి, అహ్మద్అలీ, రాజ్ కుమార్, ఆరిఫ్, కొట్టె ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

### రోడ్డు భద్రత బ్యానర్ల ఆవిష్కరణ




**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా రోడ్డు భద్రతకు సంబంధించిన బ్యానర్లు, పోస్టర్లను ఆవిష్కరించారు. జిల్లాలోని తిమ్మాపూర్ మండలంలోని రేణికుంట గ్రామ సభకు హాజరైన మంత్రి బుధవారం ఈ బ్యానర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా ప్రమాణాలను పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైన్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, డిటిఓ శ్రీకాంత్ చక్రవర్తి, ఎంవిఐ రవికుమార్ పాల్గొన్నారు.

### అల్ఫోర్స్ లో విద్యార్థులకు

## అత్యుత్తమ పతకాలు



**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే సామాజిక అవగాహన పట్ల ప్రత్యేక శ్రద్ధ ఉండాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్లో ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభ కు ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థులకు జనరల్ నాలెడ్జ పట్ల అవగాహన కల్పించడమే కాకుండా వాటిలోని అంశాలను సమగ్రంగా విద్యార్థులకు విశ్లేష్ణాత్మకంగా తెలుపాలన్నారు. వివిద అంశాల పట్ల అవగాహన పెరుగుతుందని, పోటీ పరీక్షలలో పాల్గొనడానికై విశ్వాసం కల్గుతుందని చెప్పారు. విద్యార్థులకు తరగతి గదుల్లో ప్రతి అంశం గురించి చాలా అవగాహన కల్పిస్తామన్నారు. పాఠశాలలో ఇచ్చిన ప్రోత్సాహంతో వివిద పోటీ పరీక్షలకు ఎంపిక చేస్తామని చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో యూనిఫైడ్ కౌన్సిల్ వారు నిర్వహించిన జాతీయ స్థాయి జి.కె. ఒలంపియాడ్లో పాఠశాలకు చెందిన బి. విహార్, వి. విహాన్ శౌరి, ఎ. అక్షయగ్న, డి. సమ్మితా రెడ్డి, యం. శివేన్ రెడ్డి, వి. జయంత్ క్షేత్రజ్ఞ, ఇ. ఆరుష్ పటేల్ పతకాలు సాధించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### మంత్రులకు ఘన స్వాగతం పలికిన రాజేందర్ రావు

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** కరీంనగర్ పర్యటనకు వచ్చిన జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు కరీంనగర్ లోని హెలిప్యాడ్ వద్ద బుధవారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఘన స్వాగతం పలికారు. మంత్రులను శాలువాలతో సత్కరించారు. అనంతరం తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో జరిగిన గ్రామసభకు మంత్రులతోపాటు రాజేందర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 26వ తేదీ నుంచి నాలుగు పథకాలను ఏకకాలంలో అమలుకు శ్రీకారం చుట్టబోతున్నారని తెలిపారు. ఇంత పెద్ద ఎత్తున ఒకేసారి నాలుగు పథకాలను ప్రారంభించుకోవడం ఏ రాష్ట్రంలోనూ జరగలేదన్నారు. నాడు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో భాగంగా ముఖ్యమంత్రి సారధ్యంలో ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నదని చెప్పారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12 వేల రూపాయలు ప్రభుత్వం అందజేస్తుందని చెప్పారు. దీంతోపాటు రైతులకు ఏటా 12 వేల రూపాయలను రైతు భరోసా అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వెలిచాల రాజేందర్ రావ్ సూచించారు. అర్హులైన పేదలందరికీ పథకాలు అందుతాయన్నారు.

### అల్ఫోర్స్ టైనీ టాట్స్‌లో ఘనంగా క్రీడోత్సవం



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే క్రీడల పోటీల పట్ల ఆసక్తి కనబరిచే విధంగా ప్రణా ళికలు రూపొందించాలని, తగిన వనరులను కల్పించినట్ల యితే క్రీడా పోటీలలో విజ యాలు సాధించేందుకు అవకా శాలు ఎక్కువగా ఉంటాయని అల్ఫోర్స్ విద్యా సంస్థల నిర్వాహకుడు వి. మల్లారెడ్డి అన్నారు. బుధవారం కరీంనగర్ వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ టైనీటాట్స్ ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నిర్వహించినటువంటి క్రీడోత్సవ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి పెంచాల్సిన అవసరం ఎంతగానో ఉందన్నారు. ఎదురవుతున్నటువంటి ఒత్తిడిని క్రీడలతో అధిగమించవచ్చని చెప్పారు. క్రీడల ద్వారా విద్యార్థులకు మానసిక ఉల్లాసం కలుగుతుందని, పరీక్షలలో విజయాలను చాలా సులువుగా సాధించవచ్చని తెలిపారు. పాఠశాల స్థాయిలో విద్యార్థులకు నిపుణులైన వ్యాయామ ఉపాధ్యాయులచే అత్యుత్తమ శిక్షణ ఇప్పిస్తూ వివిధ స్థాయిలలో నిర్వహింపబడేటువంటి పోటీలకు ఎంపిక చేయడమే కాకుండా వారికి తగిన ప్రోత్సాహంతో పాటు వనరులను కల్పించి విజేతలుగా తయారు చేస్తున్నామని చెప్పారు. విద్యా సంస్థల్లో విద్యార్థులకు అన్ని రకాలుగా చేయూతనిస్తూ క్రీడల పట్ల మక్కువ పెంచుతున్నామని చెప్పడంలో ఎటువంటి సందేహాలు లేదన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుక లు పరిష్కరించుకొని పాఠశాలలో విద్యార్థులకు వివిధ వినోదాత్మక క్రీడల పోటీలను నిర్వహించడం జరిగిందని చెప్పారు. క్రీడల పోటిలలో భాగంగా విద్యార్థులకు పరుగు పందెం, ఫ్రార్గ్ జంపింగ్, ఈటింగ్ చాలెంజ్, మ్యూజికల్ చైర్ చాక్లెట్ క్యాచింగ్ తదితర పోటీలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. చాలా ఉత్సాహంతో క్రీడా పోటీలలో పాల్గొన్నటు వంటి విద్యార్థులందరికీ శుభాభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### పంచాయతీ కార్యదర్శి మాకొవద్దు..

#### గ్రామ సభలో ఎంపీడీవో ఎదుట ప్రజల ఆరోపణలు..

**మానకొండూర్, ప్రభాతవార్త :** ప్రజా సమస్యలపై పట్టించుకోని మా గ్రామ పంచాయతీ కార్యదర్శి మాకొవద్దు అంటూ.. ఇన్చార్జి కార్యదర్శిగా కొనసాగుతున్న పంచాయతీ కార్యదర్శి మాకు వద్దే వద్దు అంటూ ఎంపీడీవో వరలక్ష్మి ఎదుట గ్రామస్తులు ఆరోపించారు. బుధవారం మండల పరిధిలోని వెల్ది గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజా పాలన గ్రామసభ నిర్వహించారు. గ్రామ సభలో పాల్గొన్న ఎంపీడీవో వరలక్ష్మి, గ్రామ ప్రత్యేక అధికారి అరవింద రెడ్డి, నయాబ్ తాసిల్దార్ సమ్మయ్య, ఏఈఓ రవి, ఏపీవో, పాల్గొని గ్రామంలో అర్హులైన లబ్ధిదారుల పేర్లను అధికారులు చదివి వినిపించారు. మా గ్రామంలోని ప్రజా సమస్యలను ఎవరికి చెప్పుకునేదని, గ్రామ ఇన్చార్జ పంచాయతీ కార్యదర్శిగా నియమించినప్పటి నుండి గ్రామానికి రావడంలేదని, మా సమస్యలను చెప్పుకుందామని ఫోన్ చేస్తే స్పందించడం లేదంటూ అంతేకాకుండా ఏదైనా పని కోసం వెళితే ప్రజల పైన దురుసగా ప్రవర్తిస్తున్నాడంటూ ఎంపీడీవో ఎదుట ఆరోపించారు. మాకు ఈ ఇంచార్జ కార్యదర్శి వద్దు.. మా గ్రామం చాలా పెద్దది రెగ్యులర్ కార్యదర్శిని నియమించాలని ప్రజలు ఎంపీడీవోను కోరారు. ఎంపీడీవో వరలక్ష్మి స్పందించి మరి కొద్ది రోజుల్లో ఇన్చార్జి కార్యదర్శి తొలగించి గ్రామానికి రెగ్యులర్ కార్యదర్శిని నియమించడానికి తనవంతుగా కృషి చేస్తానని చెప్పడంతో గ్రామస్తులు ఊరుకున్నారు.

### మహిళలు నేలపై పురుషులు కుర్చీల పైన



**మానకొండూర్, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెల్ది గ్రా మంలో బుధవారం నిర్వహిం చిన గ్రామసభలో గ్రామ మహి ళలను నేలపై కూర్చోపెట్టి, పురుషులను, విచ్చేసిన అధికా రులకు కుర్చీల పై కూర్చుండ పెట్టారంటూ మహిళల ఆరోపణలు వినిపిస్తున్నాయి. రెండు రోజులుగా కొనసాగుతున్న గ్రామసభల్లో ఆయా గ్రామాలలో పాల్గొన్న మహిళలను నేలపై కూర్చుండబెట్టడం, పురుషుల కోసం కుర్చీలు వేసి కూర్చోబెడుతున్నారని మహిళల్లో కొందరు వృద్ధులు, నేల పైన కూర్చోవడం వీలుకానివారు కూడా ఉన్నారని గ్రామసభల్లో మహిళలపై ఇంతటి చిన్నచూపు ఏంటని పలు గ్రామాల మహిళలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా నేటినుండి జరిగే గ్రామ సభల్లో, రాబోయే రోజుల్లో ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించిన గ్రామపంచాయతీ కార్యాలయంలో అందరిని సమానంగా కూర్చోబెట్టాలని మహిళలు కోరుతున్నారు.

### రూ.1 లక్ష ఆర్థిక సహాయంగా అందజేత



**మానకొండూర్. ప్రభాతవార్త :** మండల పరిధిలోని అన్నారం గ్రామానికి చెందిన ఆరెల్లి గోపాల్‌కు ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై తీవ్ర గాయాలయ్యాయి. కరీంనగర్ జిల్లా ప్లంబర్ కాంట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ. 1 లక్ష రూపాయలను ఆర్థిక సహాయంగా గోపాల్ కు అందజేశారు. బాధితుడు గోపాల్ ను ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకోవాలని జిల్లా ప్లంబర్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కన్నం మల్లేష్, ప్రధాన కార్యదర్శి ఎండి షరీఫ్ కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# బడే... బతికే ఉన్నాడు.. పోయింది.. బడా ఆయుధం ఏకె 47

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

తెలంగాణ మావోయిస్టు అగ్రనేత రాష్ట్ర కార్యదర్శి, మిలటరీ ఆపరేషన్ చీఫ్ బడే దామోదర్ అలియాస్ బడే చొక్కారావు ఈ నెల 16న చత్తీస్‌ఘడ్ రాష్ట్రం, బీజాపూర్ జిల్లా ఊసూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పూజారి-కాంకేర్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులకు, భద్రత బలగాలకు జరిగిన ఎదురుకాల్పుల్లో దామోదర్ మృతి చెందినట్లు ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా, ఇతరత్ర సోషల్ మీడియాలలో కుప్పలు, తెప్పలుగా వార్తలు వచ్చాయి. ఈ వార్తలను చత్తీస్‌ఘడ్ బస్తర్ రేంజ్ ఐజి పి సుందర్‌రాజన్, దంతెవాడ డిఐజి కమలాలోషన్ కశ్యప్, బీజాపూర్ ఎస్పి జితేందర్ యాదవ్ మృతి చెందిన 16మందిలో బడే దామోదర్ చనిపోలేదని అప్పుడే తేల్చి చెప్పారు. ఆ మరునాడు మావోయిస్టు బస్తర్ డివిజన్ కమిటీ పేరుతో చొక్కారావు మృతి చెందినట్లు మావోయిస్టు నేత గంగానది పేరుతో లేఖ విడుదల కావడంతో, ఇటు మావోయిస్టు పార్టీ సానుభూతి పరుల్లోను, విప్లవ సంఘాలలోను, పోలీస్ యంత్రాంగంలోను అయోమయ పరిస్థితులు నెలకొన్నాయి. ఇంతకి మావోయిస్టు రాష్ట్ర కార్యదర్శి బడే దామోదర్ ఎదురుకాల్పుల్లో మృతి చెందలేదని, దామోదర్ స్వస్థలం ములుగు జిల్లా తాడువాయి మండలం కాల్వపల్లి గ్రామంలో ఆయన కుటుంబ సభ్యులకు, పార్టీ సానుభూతి పరులకు విప్లవ పార్టీ నేతలకు దామోదర్ సజీవంగా బతికే ఉన్నాడని, సమాచారం అందినట్లు ప్రభాతవార్తకు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం అందింది. అప్పటికే దామోదర్ మరణవార్తను పోలీస్ ఉన్నతాధికారులు, ఇంటలీజెన్స్ వర్గాలు ఇంత వరకు ధృవీకరించలేదు. మావోయిస్టు ఉద్యమంలో నాటి పిపుల్స్ వార్ నుండి నేటి మావోయిస్టు పార్టీ వరకు 1998లో దళసభ్యుడిగా మొదలైన దామోదర్ ప్రస్థానం, అనేక హోదాలలో దామోదర్ ఒక చిచ్చరపిడుగులా ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవడంలో గానీ, వర్గ శత్రువు నిర్మూలనలో గానీ, అణగారిన ప్రజలకు చేయుతనివ్వడంలో గానీ, మావోయిస్టు పార్టీలో దామోదర్‌దే పైచేయి అని చెప్పవచ్చు. ఎక్కువ శాతం దామోదర్ ఉమ్మడి వరంగల్ జిల్లా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల పరిధిలో మావోయిస్టు పార్టీని బలోపేతం చేయడంలో ఆయనకు ఆయనే సాటిగా ఎదుగుతూ వచ్చాడు. మంథని, మహాదేవపూర్, పెద్దపల్లి, హుజురాబాద్, హుస్నాబాద్ ప్రాంతాల పరిధిలో దామోదర్‌కు రైట్ హాండ్‌గా కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేష్ ఇరువురు జత కట్టడంలో పై మూడు ఉమ్మడి జిల్లాల పరిధిలో అనేక ప్రజా ఉద్యమంలో శ్రీకారం చుట్టారు. ఆరుమాసాల క్రితమే రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా స్వీకరించిన దామోదర్. ఇంత వరకు షెల్టర్ జోన్‌గా ఉన్న చత్తీస్‌ఘడ్ ప్రాంతంలో దండకారణ్యంలో పోలీస్ బలగాలు కాలు మోపడంతో, మావోయిస్టు దళాలు ఉక్కిరి బిక్కిరి కావడంతో, దళాలను సుదూర రహస్య షెల్టర్ జోన్‌లకు మార్చే ప్రయత్నంలో దామోదర్ రెండు మాసాలుగా చత్తీస్‌ఘడ్ అటవి ప్రాంతంలోనే సమాలోచనలు చేస్తున్న తరుణంలో, 14వ తేది రాత్రి దామోదర్ తన ముఖ్యమైన నలుగురు అనుచరులతో మొన్న జరిగిన ఎన్‌కౌంటర్ ప్రాంతం నుండి కాంకేర్ అటవి ప్రాంతం దాటి పార్టీ పనిమీద బయటకు వెళ్లడం మూలంగా, 16వ తేది జరిగిన ఎన్‌కౌంటర్ నుండి బడే దామోదర్ అలియాస్ చొక్కారావు, ఆయన నలుగురు ముఖ్య అనుచరులు ప్రాణాలతో బయటపడినట్లు ప్రభాతవార్తకు విశ్వసనీయ సమాచారం. పార్టీ పని నిమిత్తం బయటకు వెళ్తున్న తరుణంలో దామోదర్ తన బడా అయుధమైన ఎకె 47 ఆయుదాన్ని అనుచరులకు అప్పగించి, మరో ఆయుదంతో బయటకు వెళ్లడంతో, ఎన్‌కౌంటర్ జరిగిన సమయంలో రెండు రోజుల ముందే బయటకు వెళ్లి పోయిన దామోదర్, ఆయన ముఖ్య అనుచరులు ప్రాణాలతో బయట పడగా, ఇక్కడ కాంకేర్ అటవి ప్రాంతంలో తన అనుచరులకు వచ్చిన ఎకె 47 ఆయుదం కనిపించడకుండా పోయినట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. ఈ సంఘటనలో బడే దామోదర్ అలియాస్ చొక్కారావు బతికే ఉన్నాడు. ఆయన ఆయుధం ఎకె 47 ఎన్‌కౌంటర్‌లో మిస్సనైట్లు తెలుస్తుంది. ఉత్తర తెలంగాణ ప్రాంతంలో రాష్ట్ర మావోయిస్టు కార్యదర్శి హోదాలో బడే దామోదర్, రాష్ట్ర కమిటీ సభ్యుడు కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేష్‌లు, సురక్షితంగా ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం. ఎదిఏమైనప్పటికి 16వ తేదిన ఎన్‌కౌంటర్ జరుగగా, పోలీసు బలగాలకు, మావోయిస్టులకు అ నెల 21న చత్తీస్‌ఘడ్, ఒరిస్సా రాష్ట్రాల సరిహద్దులో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో 27మంది మావోయిస్టులు మృత్యువాత పడడం, అందులో కేంద్ర కమిటీ సభ్యుడు చలపతితో పాటు, మరో రాష్ట్ర కమిటీ సభ్యుడు మృతి చెందడం మావోయిస్టు పార్టీకి దెబ్బ మీద దెబ్బ.. ఎదురుదెబ్బలు తగులుతుండడంతో ఆ పార్టీ నేతలు, సభ్యులు చెట్టకోకరు, పుట్టకోకరుగా చెల్లచెదురైపోయారు. బడే దామోదర్ అలియాస్ చొక్కారావు క్షేమంగా ఉన్నట్లు కుటుంబీకులకు, గ్రామస్తులకు పక్కా సమాచారం ఉండడంతో, వారంత ఊపిరి పీల్చుకుంటున్నారు. ఇలాంటి సంఘటనే 1992లో కరీంనగర్ జిల్లా వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామపంచాయితీ పరిదిలోని అచ్చంపల్లిలో ఆనాడు ఒక ఇంట్లో షెల్టర్ తీసుకున్న మావోయిస్టు దళానికి ఎదురుకాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఆ మృతుల్లో హుజురాబాద్ ప్రాంతానికి అనపూరం కొరయ్య, ఆలియసో ఎకె ఉన్నట్లు పోలీస్ వర్గాలు దృవికరించాయి. ఆ మృతదేహం అనపూరం కొమురయ్య, జిల్లా మావోయిస్టు పార్టీ కార్యదర్శి రామన్నదని, కొన్ని వర్గాల ప్రజలు తేల్చిచెప్పాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో అనపూరం కొమురయ్య లేడని, ఎకె బతికె ఉన్నాడని, పోయింది ఆ రోజుల్లో ప్రతికలు గోషించాయి. నాలుగు సంవత్సరాల తర్వాత ఎల్కతుర్తి మండలం గోపాలపూర్ గ్రామంలో రాష్ట్ర అప్పటి కర్షక పరిషత్ చైర్మన్ దుగ్గిరాల వెంకటరావును ప్రజాకోర్టులో అనపూరం కొమురయ్య కాల్చిచంపడంతో ఎకె బ్రతికే ఉన్నాడని పోలీస్ బలగాలకు నాడు బుజువైపోయింది.




# అంతిమ దహనసంస్కారాలకు.. అమడదూరంలో కొత్తపల్లి

**అష్టకష్టాలు పడుతున్న గ్రామస్తులు..**
**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణానికి సమీపంలో ఉన్న కొత్తపల్లి ప్రజలకు కావల్సిన కనీస సౌకర్యాలు లేక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. కనీసం అంతిమ సంస్కారాలను నిర్వహించడానికి కూడా సరైన సౌకర్యాలకు గ్రామస్తులు నోచుకోకపోవడం భాదాకరం. గత పదేళ్ల క్రితం బిఆర్‌ఎస్ ప్రభుత్వం గ్రామానికి అంతిమ సంస్కారాలు నిర్వహించేందుకు స్మశాన వాటికలను మంజూరు చేయగా, సరిపడ నిదులు లేకపోవడంతో ఈ గ్రామంలో స్మశాన వాటిక అసంపూర్తిగా మిగిలింది. ఆ నిధులతో రెండు చితి పేర్చే గదులను నిర్మించారు. గ్రామస్తులు ఎవరైన ఎవరైన మృతి చెందితే దహన సంస్కారాలు అక్కడ చేయడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. స్మశాన వాటికకు సుమారు 8గుంటల స్థలం కేటాయించగా, దానికి హద్దులు పెట్టకపోవడం, చుట్టూ కంపౌండ్ వాల్ లేకపోవడం, కంకర కుప్పలు, మొరం, రాళ్లు, రప్పలు వెళ్లడానికి ప్రజలు జంకుతున్నారు. ఏపుగా పెరిగిన చెట్లు, గుంతలతో స్మశాన వాటిక పూర్తిగా నిరుపయోగంగా మారింది. గత ఐదేళ్ల క్రితం కొత్తపల్లి గ్రామం హుజురాబాద్ మున్సిపాలిటీలో అనుసందానం కాగా, కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగా, అధికారులు, ప్రజాప్రతినిధులకు ఈ సమస్య తెలిపిన పట్టించుకునే పాపాన పోలేదని ఈ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత 12ఏళ్లుగా గ్రామానికి స్మశాన వాటిక కావాలని అధికారుల చుట్టు తిరిగితే నమమాత్రపు నిధులు మంజూరు చేసి, అసంపూర్తిగా నిర్మించి వదిలేసారు. గత ఐదేళ్లుగా మళ్లి అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరుగుతున్న ఎవరు పట్టించుకోవడం లేదని బిఆర్‌ఎస్ నాయకులు రవి ఆందోళన వ్యక్తం చేసారు. కేసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయగా, స్మశాన వాటిక ఎంట్రన్స్ తోరణము, బోరుబావి, మోటార్ బిగించడం, రెండు చితి పేర్చే గదులను నామామాత్రంగా నిర్మించారు. చితి గదులకు సమానంగా భూమిని చదును చేయకపోవడం, రాళ్ల రప్పలు, కంపౌండ్ వాల్ లేకపోవడం విష జంతువులకు నిలయంగా మారిందని రవి విలేకరులతో విన్నవించుకున్నారు. ఇప్పటికైన కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకుని అంతిమ సంస్కారాలు



ప్రశాంతంగా నిర్వహించుకునేలా తగిన ఏర్పాట్లు చేసేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు రవి డిమాండ్ చేసారు.

## హుజూరాబాద వార్త



# 40 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు

**-ఇక కార్డుల జారీ నిరంతర ప్రక్రియ**

**- అర్హత కలిగిన వారందరికీ పథకాలు వర్తింపు**

**- రేణికుంట గ్రామసభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

తిమ్మాపూర్, ప్రభాత వార్త






రాష్ట్ర వ్యాప్తంగా 40 లక్షల మందికి రేషన్ కార్డులు అందించనున్నట్టు రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాల కోసం లబ్ధిదారు లను గుర్తించేందుకు తిమ్మాపూర్ మండలం రేణికుంటలో బుధవారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన గ్రామసభకు బీసీ సంక్షేమం, రవాణాశాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్లలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం 40 వేల వరకు రేషన్ కార్డులు ఇవ్వగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 13 నెలలకే 40 లక్షల మందికి రేషన్ కార్డులు ఇచ్చేందుకు పూర్తిస్థాయిలో సన్నాహాలు చేసిందన్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థను పటిష్టపర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకున్నదని, అందులో భాగంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతోపాటు మంత్రులంతా కలిసి ప్రజాపంపిణీ విధానంలో ప్రజలకు మరింత మేలు చేకూర్చాలని నిర్ణయించడం జరిగిందని, అందుకు అనుగుణంగా మార్పులకు శ్రీకారం చుట్టామని ఆయన వివరించారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసా, కొత్త రేషన్‌కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద అర్హత కలిగిన ప్రతి ఒక్కరి లబ్ధిచేకూర్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గ్రామసభల్లో వెల్లడించే జాబితాల్లో పేర్లు లేని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఆయా పథకాల కోసం మళ్లీ పేర్లు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజాపాలన, ప్రజావాణి, ఈసేవా కేంద్రాల్లో నమోదు చేసుకున్న దరఖాస్తులను కూడా అధికారులు పరిశీలిస్తారన్నారు. పాత రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులకు అవకాశం కల్పిస్తామన్నారు. రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ నిరంతరం సాగుతుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. తాము అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులు ఇస్తామని విస్పష్టం చేశారు. రేషన్ కార్డుల ప్రక్రియ పూర్తి కాగానే ప్రతీ వ్యక్తికి 6కిలోల సన్నబియ్యం ఇవ్వబోతున్నామని ప్రకటించారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం తినడానికి పనికి బియ్యాన్ని పేదలకు అందించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అలా కాకుండా నాణ్యమైన సన్న బియ్యాన్ని ఇస్తుందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమిలేని వ్యవసాయ కూలీలకు ఏడాదికి 12వేల రూపాయలు అందించనున్నామని, వ్యవసాయ కూలీలను ఆదుకునే ఇలాంటి పథకం తెలంగాణలో తప్ప స్వతంత్ర భారతంలో మరెక్కడా లేదని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు. మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న నాలుగు ప్రతిష్టాత్మకంగా పథకాల కింద అర్హులందరికీ లబ్ధి చేకూరుస్తామన్నారు. ఆయా పథకాల కింద దరఖాస్తు చేసుకున్న వారు పేర్లు లేవని ఆందోళన చెందవద్దని, మళ్లీ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ గ్రామసభలో రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణాశాఖామంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జీ వెలిచాల రాజేందర్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, ఉపాధ్యక్షుడు తమ్మనవేని రాములు యాదవ్, కరుణాకర్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎలుక రాజు ఎస్ ఎల్ గౌడ్, మాచర్ల అంజయ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ గోదావరిఖని నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**- నూతన కార్యవర్గం క్లబ్ ప్రతిష్టతను పెంచేలా పని చేయాలి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



గోదావరిఖని ఎఫ్‌సిఐ గౌతమీ నగర్‌లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ దేవాలయంలో సోమవారం వాసవి క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం, 20 సంవత్సరాల మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సేవా కార్యక్రమంలో భాగంగా ముందుగా 25 మందికి దుప్పట్లను పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ కటుకం హరీష్, డిస్ట్రిక్ట్ గవర్నర్ ఇల్లందుల కిషోర్ కుమార్, క్యాబినేట్ సెక్రటరీ జైన అర్చన పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు మోతిపాటి ఆనంద్ బాబు సభాధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. నూతన అధ్యక్షులు గుండా రమేష్‌కు బాధ్యతలు అప్పగించారు. తొలుత జిల్లా కో ఆర్డినేటర్ పంతగుల రవి ఆహుతులను వేదికపైకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా గుండా రమేష్, కార్యదర్శిగా మోదే శ్రీనివాస్, కోశాధికారిగా కేశెట్టి శ్రీరాములు, సంయుక్త కార్యదర్శి, ఉపాధ్యక్షులు, డైరెక్టర్లతో ముఖ్య అతిథులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ కటుకం హరీష్ మాట్లాడుతూ క్లబ్ నాయకత్వం తమ పదవులకు వన్నె తెచ్చేలా కృషి చేయాలని సూచించారు. వెనుకబడిన ఆర్యవైశ్యులను అభివృద్ధికిలోకి తెస్తూ ముందుకు సాగాలని కోరారు. వాసవి క్లబ్ ఎంచుకున్న సేవా కార్యక్రమాలను ముందుకు నడిపిస్తూ పేదలకు, అభాగ్యులకు ఆసరాగా వాసవి క్లబ్ కార్యవర్గం నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ గవర్నర్ పుల్లూరి బాల మోహన్, సెక్రటరీ సర్వీస్ కొంకుమొట్టి వెంకటేశ్వర్లు, అల్లంకి లచ్చయ్య, ఐపిసి పతంగి రవీందర్, అనిల్ కుమార్, అనంతుల రాజశేఖర్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నటరాజశేఖర్, చంద సంతోష్, విషశెట్టి శ్రీనివాస్, అశోక్, సత్యం, బాపన్న తదితరులున్నారు. ఈ సమావేశంలో ఒక సిల్వర్ స్టార్ కెసిజిఎఫ్ క్లబ్ ద్వారా ఇవ్వడానికి అంగీకారం తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ పూర్వ అధ్యక్షులను ఘనంగా సత్కరించారు.

# పెద్దపల్లి వార్త



## స్కౌట్స్ అండ్ గైడ్స్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపిన విద్యాశాఖాధికారి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి స్కౌట్స్ అండ్ గైడ్స్ తృతీయ తోఫాన్ టెస్టింగ్ క్యాంప్‌లో పాల్గొని ఉత్తీర్ణులైన స్కౌట్స్ అండ్ గైడ్స్‌ను జిల్లా విద్యా శాఖ అధికారి మాధవి ప్రత్యేకంగా అభినందించారు. బుధవారం జిల్లా విద్యా శాఖ అధికారి కార్యాలయంలో నూతనంగా ఎంపికైన 65 మంది స్కౌట్స్ అండ్ గైడ్స్‌కు జిల్లా విద్యా శాఖ అధికారి సర్టిఫికేట్లు పంపిణీ చేశారు. హైదరాబాద్‌లోని రాజ పురస్కార్ టెస్టింగ్ క్యాంప్‌లో పాల్గొన్న స్కౌట్స్ అండ్ గైడ్స్‌ను జిల్లా విద్యా శాఖ అధికారి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ సూర్యదేవర జ్యోతి, జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ కమిషనర్ జె.రవీందర్, ఎల్‌వి.లక్ష్మి, స్కౌట్స్ అంగ్ గైడ్స్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## నవోదయలో ఘనంగా టెక్ నోవా సైన్స్ ప్రదర్శన

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండంలోని నవోదయ హైస్కూల్‌లో టెక్నోవా 2025 సైన్స్ ఫెయిర్ ప్రదర్శన బుధవారం ఘనంగా జరిగింది. హెడ్ మాస్టర్ తిరుపతి గౌడ్ అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్, రామగుండం ఎస్ఐ సంధ్యారాణి, విశ్వ భారతి విద్యా సంస్థల చైర్మన్ బందారపు యాదిగిరి గౌడ్, నోయల్ జోసెఫ్, ప్రవీణ్ కుమార్ హాజరై ప్రారంభించారు. సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో నవోదయ పాఠశాల విద్యార్థులు దాదాపుగా 350 ప్రాజెక్టులకు పైగా ప్రదర్శించి తమలోని నైపుణ్యాలను ప్రదర్శించారు. ముఖ్యంగా ఎన్‌టిపిసి ప్రాజెక్ట్, వాటర్ ఫౌంటెన్, బ్లడ్ టెస్టింగ్ క్యాంప్, రాకెట్ లాంచింగ్ క్యాంప్, సోలార్ ప్లాంటోరియం, సోలార్ కూలర్ ఇలా అనేక ప్రాజెక్టులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా విశ్వ భారతి విద్యా సంస్థల చైర్మన్ బందారపు యాదిగిరి గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు అవసరమని, చదువు ఒకటే వారికి పూరిపూర్ణత ఇవ్వదని, చదువుతోపాటు వారికి ఆసక్తి గల నైపుణ్యాలను పెంపొందించుకుంటేనే వారు బయట సమాజంలో గొప్ప వ్యక్తులుగా గుర్తింపు పొందే అవకాశం ఉంటుందని అన్నారు. అనంతరం విజేతలకు ముఖ్య అతిథులు బహుమతులు ప్రదానం చేశారు.

## మల్టీ లెవల్ మార్కెటింగ్ స్కీమ్‌లతో అప్రమత్తంగా ఉండాలి

**– రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.



మోసపూరిత వాగ్ధానాలు, ప్రకటనలతో మోసాలకు పాల్పడుతున్న మల్టీలెవల్ మార్కెటింగ్ స్కీమ్‌ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటనలో సూచించారు. ప్రజల సొమ్ము దోచుకునేందుకు సైబర్ నేరగాళ్లు రోజు రోజుకు కొత్త పోడకలతో ప్రజల బలహీనతలను పెట్టుబడిగా చేసుకునేందుకు కొత్త పద్ధతులను ప్రయోగిస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగా మల్టీలెవల్ మార్కెటింగ్ స్కీమ్‌లతోపాటు క్రిప్టో కరెన్సీ, ఆగ్రో గార్మెంట్స్, హెర్బల్ అండ్ హెల్త్, గృహ పరికరాలు వంటి వాటిపైన పెట్టుబడులు పెట్టి అధిక మొత్తంలో లాభాలు గడించవచ్చని నమ్మించి ప్రజల నుంచి డబ్బులను దోచేస్తున్నారని అన్నారు. ఈ స్కీమ్‌ల ప్రధాన లక్ష్యం విలాసవంతమైన వస్తువులు అందజేస్తామని, సొంత ఇంటి కలను నెరవేరుస్తామని, విదేశీ యాత్రలకు పంపిస్తామని మోసపూరితమైన వాగ్ధానాలతో ఈ స్కీమ్‌లను నిర్వహిస్తున్న సైబర్ నేరగాళ్లు మొదటగా కొంత డబ్బుతో ప్రాథమిక సభ్యత్వాన్ని కల్పిస్తారని అన్నారు. సభ్యత్వం పొందిన వారితో మరికొంత మందిని చేర్పిస్తే పెద్ద మొత్తంలో డబ్బులు వస్తాయని, ప్రజలను ప్రలోభ పెడుతూ కోట్లలో డబ్బులు కొల్లగొట్టడం ఈ స్కీమ్‌ల ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గుర్తించాలని, ప్రజల దృష్టిని ఆకర్షించే ప్రకటనలను నమ్మి మోసపోవద్దని, ఇలాంటి స్కీమ్‌ల పట్ల నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే తక్షణహే 1930 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని లేక సమీప పోలీస్ స్టేషన్‌లలో కానీ ఫిర్యాదు చేయాలని అన్నారు.

## నిరుపేద యువతి వివాహంలో భోజనాల ఏర్పాటు

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని వినోభా నగర్‌లో నివాసముండే నిరుపేద కుటుంబం సయ్యద్ యూసుఫ్ కూతురు వివాహం బుధవారం వారి స్వగృహం వద్ద జరుగగా, వివాహానికి వచ్చిన వారికి ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రెస్‌క్లబ్ ఆవరణలో 500 మందికి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ వివాహానికి ఆర్థిక సహాయం అందించిన దాతలకు, ఆర్గనైజేషన్ సభ్యులకు ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు షేక్ హాజీ అలీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ సభ్యులు మహమ్మద్ మునీర్, సభ్యులు పాల్గొన్నారు.

## నిరుపేద గర్భిణికి 5వ నెల పోషకాహారం

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని ఇంద్రనగర్‌కు చెందిన 8 నెలల నిరుపేద గర్భిణీ లాస్యకు నీడ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దాత యూనియన్ బ్యాంక్ ఉద్యోగి ఎస్.కరణ్ సహకారంతో నాలుగు నెలలుగా పోషకాహారం అందిస్తున్నారు. ఈ మేరకు దాత సహకారంతో బుధవారం 5వ నెలకు సంబంధించిన పోషకాహారాన్ని నీడ సంస్థ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్ చేతుల మీదుగా అందజేశారు. గర్భిణీకి పోషకాహారం అందిస్తున్న దాత కరణ్‌కు ఈ సందర్భంగా గర్భిణి లాస్య, ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలిగేటి సాయి ప్రకాష్, సూరజ్ తదితరులున్నారు.

## దివ్యాంగులు ఆన్‌లైన్ దరఖాస్తులు సమర్పించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఫిబ్రవరి 2లోపు స్వయం ఉపాధి పథకాలకు దివ్యాంగులు ఆన్‌లైన్ దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగులకు స్వయం ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం జిల్లాకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి 50వేల రూపాయల విలువ గల 17 యూనిట్లు మంజూరు చేయడం జరిగిందని, జనవరి 23 నుంచి ఫిబ్రవరి 02, 2025 వరకు ఆసక్తి గల దివ్యాంగులకు తమ దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. టిఎస్‌ఓబిఎంఎంఎస్. జిఓవి.ఇన్ వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. అర్హత కలిగిన దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 9440852495 నెంబర్‌కు సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పదవి విరమణ సన్మానం

ఎలిగేడు, ప్రభాతవార్త:

ఎలిగేడు పోస్ట్ ఆఫీస్ లో విధులు నిర్వహిస్తున్న జిడిఎస్ ఎండి గరిమెళ్ళ వెంకటేశ్వర్లు బుధవారం పదవి విరమణ కావడంతో సిబ్బంది వారికి శాలువాలతో ఘనంగా సన్మానించారు ముఖ్యఅతిథిగా ఎస్ పి ఎం రాజశేఖర్ ఏ ఐ జి డి ఎస్ రాజేశం ఏఐజీడిఎస్ డివిజనల్ సెక్రెటరీ బి శంకరయ్య ట్రెజరర్ సుల్తాన్ జిడిఎఫ్ సిబ్బంది మల్లేశం వి శ్రీనివాస్ సదాశివరెడ్డి లతోపాటు ఈడి స్టాఫ్ లతోపాటు కుటుంబ సభ్యులు పాల్గొని శాల్వాలతో సన్మానించారు

## ప్రతి పేదవాడికి తెల్ల రేషన్ కార్డ్ ప్రభుత్వ లక్ష్యం

**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు**

సుల్తానాబాద్ ప్రభాతవార్త:

ప్రతి పేదవాడికి తెల్ల రేషన్ కార్డు అందించడం ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి కుక్క లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. మున్సిపల్ పరిధిలోని 14 వ వార్డులో బుధవారం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా వార్డు సభకు ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం , ఆరోగ్యశ్రీ 10 లక్షల పెంపు , గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు కరెంటు బిల్లు మాఫీ , 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను విజయవంతంగా అమలు చేశామని, అదేవిధంగా రెండవ సంవత్సరం ప్రారంభంలోనే మరో నాలుగు నూతన సంక్షేమ పథకాల అమలుకు కార్యాచరణ చేపట్టామని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా మార్గదర్శకాలు ప్రకారం వ్యవసాయ భూమిలేని కుటుంబాలను గుర్తించామని వీరికి సంవత్సరానికి 12 వేల రూపాయలను రెండు విడుతలలో వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని దీనికి సంబంధించిన జాబితా గ్రామాలలో ప్రదర్శిస్తామని ,ఏదైనా అభ్యంతరాలు ఉన్నా , ఇంకా ఎవరైన అర్హులు ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చని వాటిని కూడా పరిశీలించి అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఉగాది నుండి ప్రతి తెల్ల రేషన్ కార్డు దారుడికి 6 కిలోల సన్న బియ్యం అందిస్తామని పేర్కొన్నారు. సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇచ్చామని ఒక్కొక్క రైతుకి ఒక ఎకరం కు 10 నుండి 12 వేల రూపాయలు బోనస్ వచ్చిందన్నారు. నిరుపేదకు 5 లక్షల రూపాయల ఇందిరమ్మ గృహాన్ని అందించడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, కేడీసీసీ జిల్లా డైరెక్టర్ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, సాయిరి మహేందర్, సిద్ధ తిరుపతి, గుర్రాల శ్రీనివాస్,సయ్యద్ మస్రత్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, తాసిల్దార్, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఎంపీడీఓ దివ్యదర్శనరావు లతో పాటు అధికారులు ,లబ్ధిదారులు పలువురు పాల్గొన్నారు.

# సమతుల్య ఆహారంతో అనారోగ్య సమస్యలు ఉత్పన్నం కావు

..ఐ జి డి జిల్లా కోఆర్డినేటర్ మిట్టపల్లి లిటిల్

**చొప్పదండి ప్రభాతవార్త** విద్యార్థులు సమతుల్య ఆహారాన్ని తీసుకుంటే అనారోగ్య సమస్యలు ఉత్పన్నం కావని ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ జిల్లా కోఆర్డినేటర్ మిట్టపల్లి లిటిల్ అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల కళాశాలలో రుక్మాపూర్ లోని ఆదర్శ పాఠశాలలో కస్తూరిబా పాఠశాలలో సమతుల్య ఆహార ప్రాముఖ్యతపై ఆయన విద్యార్థులకు వివరించారు సమతుల్య ఆహారము అనేది చురుకైన జీవితానికి శ్రేయస్సుకు మూల స్తంభం అని అన్నారు ఇది శక్తి ఉత్పత్తి కణజాల మరమ్మత్తు రోగ నిరోధక శక్తి పనితీరు జీవక్రియ నియంత్రణకు కీలకమైన విటమిన్లు ఖనిజాలు యాంటీ ఆక్సిడెంట్లు మైక్రో న్యూట్రిమెంట్లను అందిస్తాయని తెలిపారు ఈ సందర్భంగా పాటల



రూపంలో విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో గురుకుల బాలికల కళాశాల ప్రిన్సిపల్ ఎల్ స్వాతి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ నిమ్మల సుధాకర్ కస్తూరిబా కోఆర్డినేటర్ వై భార్గవి ఐ జి డి సిబ్బంది వల్లాల ఎల్ల దాస్ నవీన్ తదితరులు పాల్గొన్నారు




# ప్రజా ప్రభుత్వంలో అందరికీ సంక్షేమ పథకాలు

చొప్పదండి ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని కాంగ్రెస్ పార్టీ చొప్పదండ పట్టణ శాఖ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో జనవరి 26 రోజు న ప్రారంభిస్తున్న సంక్షేమ పథకాలు రేషన్ కార్డ్, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ,ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి ఒక్కరికి కచ్చితంగా అందుతాయని అన్నారు దీనిలో ఎలాంటి అనుమానం అవసరం లేదని ప్రతిపక్షాల నయవంచన మాటలు ఎవరు నమ్మవద్దు అని అన్నారుగత పది సంవత్సరాలు దొరల పాలనలో ఒక రేషన్ కార్డు ఇచ్చిన పాపానికి పోలేదని అలాగే డబుల్ బెడ్ రూమ్ రైతు రుణమాఫీ ఏది కూడా ఇదిగో ఇస్తాం అదిగో ఇస్తామని కాలం వెళ్లదీశారని కానీ ఈ ప్రజా ప్రభుత్వంలో అలా కాదని ఇదివరకే మహిళలకు ఉచిత బస్సు ,500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్లు ఇండ్లకు ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని తెలిపారు

# ప్రజా పాలన గ్రామ సభల్లో 796 మంది దరఖాస్తులు

మల్యాల, ప్రభాతవార్త

మల్యాల మండలం లో నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామసభల సందర్భంగా అనేకమంది తమకు అర్హత ఉ న్నా కూడా సర్వే లో పేర్లు రాలేదని వాపోయారు,, దీంతో వాళ్ళంతా మళ్ళీ కొత్తగా దరఖాస్తులు చేసుకున్నారు, బుధవారం మండలంలోని సర్వపురం, బలంతపూర్, మద్దుట్ల ,రామ న్నపేట, నూక పల్లి గ్రామాలలో అధికారులు గ్రామ సభలో నిర్వహించారు, ఆయా గ్రామాలలో కొత్త రేషన్ కార్డులు, ఇ న్ది దిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు 796 మంది కొత్తగా దరఖాస్తులు చేసుకున్నారు, ఇందులో రేషన్ కార్డుల కొరకు 473 మంది, ఇందిమ్మ ఇండ్ల కు242 మంది, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు 80 మంది, రైతు భరోసా లబ్ధికోసం బలవంతపూర్ లో ఒకరు దరఖాస్తు చేసుకున్నారు, సర్వపూర్ లో జరిగిన గ్రామ సభకు జగిత్యాల జిల్లా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ హాజరు కాగా, తహసీల్దార్ మునీందర్, డిప్యూటీ తహ సిల్దారు నీతూ, ఎంపీడీవో స్వాతి ఎంపీ ఓ ప్రవీణ్, ఈజీఎస్ ఏపీఓ శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ తిరుపతి పాల్గొన్నారు

# హనుమాన్ భజన మండలి సభ్యులకు ఘన సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి పట్టణంలోని హనుమాన్ భజన మండలి సభ్యులను జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులను వారు అందిస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి ఘనంగా సన్మానించి మెమెంటోళ్లను బహిష్కరించారు ఈ మేరకు కరీంనగర్ జిల్లా లోని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్న గర్రెపల్లి మహేశ్వర శర్మ గారిచే నిర్వహించ నున్న శ్రీ మహా భారత జ్ఞాన యజ్ఞము లో పాల్గొన్న హనుమాన్ బజాన సభ్యులు చీకట్ల లచ్చయ్య జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు దండే రమాదేవి రవీందర్ సిపల్లి రాజామల్లయ్య గడ్డం రమేష్ గుర్రం జయప్రద తిరుమల పెంచికల రమాదేవి చట్పల్లి సర కసుర భాగ్య వీరు పాడిన హరి నామ సంకీర్తన లకు పాటలకు జ్ఞాన యజ్ఞ నిర్వాహకులు నలుమాచు మనోహర్ రాధ కళ వేదిక నిర్వాహకులు నలు మాచు చంద్రశేఖర్ ఘనంగా సన్మానించారు

# వైభవంగా శ్రీ బాల రాముని ప్రాణ ప్రతిష్ట ప్రథమ వార్షికోత్సవం

**వేములవాడ టౌన్, ప్రభాత వార్త:** అయోధ్య శ్రీ బాల రాముని ప్రాణ ప్రతిష్ట ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా వేములవాడలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా



విద్యార్థులు అయోధ్య రామ మందిరం గురించి ఉపన్యాసాలు ఇవ్వడం జరిగింది. బాల రాముని గురించి పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మాతాజీలు, ఆచార్యులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారని ప్రధానాచార్యులు చిలుక గట్టు తెలిపారు.

# రసాభాసగా గ్రామ సభలు

వీణవంక, ప్రభాత వార్త:



గ్రామ సభల్లో సంక్షేమ పథకాలు అనర్హులకు ఎలా వచ్చాయని ఆయా గ్రామ ప్రజలు నిల దీయడంతో సభ ప్రాంగా ణాలు రసాభాసగా మారాయి. రెండవ రోజు బుధవారం వీణవంక మండల కేంద్రంతో పాటు పోతిరెడ్డి పల్లి, మామిడాల పల్లి, బోంతుపల్లి, వల్బాపూర్, నర్సింహులపల్లి, లస్మక్క పల్లి, కోర్కల్ గ్రామాల్లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల పై ఆయా గ్రామాలకు కేటాయించిన అధికారుల సమక్షంలో జరిగింది. సభ ప్రారంభంలో అధికారులు పథకాల నిబంధనలు, దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు చదివి వినిపించారు. అంతే కాకుండా అర్హులైన వారుంటే దరఖాస్తు చేసుకోవాలని వివరించారు. వల్బాపూర్ గ్రామం మినహా మిగతా గ్రామాల్లో ఉపాధి పనులకు వెళ్ళిన నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, అదే విధంగా నిరుపేదలమైన ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకొంటే అర్హులకు రాకుండా అనర్హులకు జాబితాలో ఎందుకు గుర్తించారని అధికారుల వాగ్వాదానికి దిగడంతో అక్కడే ఉన్న పోలీసులు వారిని వారింపజేసి అర్హులైన వారుంటే దరఖాస్తు నేడు స్వీకరిస్తామని, ఇది నిరంతర ప్రక్రియని తెలపడంతో సభ సజావుగా సాగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎం. శ్రీధర్, తహశీల్దార్ జి. శ్రీనివాస్, ఉప తహశీల్దార్ నిజా మొద్దిన్, వ్యవసాయ అధికారి గణేష్, ఎంపిఒ సురేందర్, రెవెన్యూ పరిశీలకులు రవి, నర్సయ్య లతో పాటు ఉపాధి హామీ అధికారులు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# గ్రామ నవ నిర్మాణ సమితి ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



గ్రామ నవ నిర్మాణ సమితి ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టులో భాగంగా " మన ఇంటి మందం మన పంట" ప్రకృతి వ్యవసాయం అనే సంకల్పంతో రసాయన ఎరువులు వాడకుండా ప్రకృతిలో లభించే సహజ వనరులతో వ్యవసాయం చేయాలనే ముఖ్య ఉద్దేశంతో మన ఆరోగ్యాలను మనమే కాపాడుకోవాలని, మన ముందు తరాలకు ఆదర్శంగా నిలవాలని దీని ముఖ్య ఉద్దేశం. ప్రకృతి వ్యవసాయం చేయడం వలన ప్రకృతిలో కాలుష్యం నివారించవచ్చని, ఇందులో భాగంగా బుధవారం జమ్మికుంట మండలంలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో రామడుగు లక్ష్మి సంపత్ రావు అనే రైతులు ముందుకు వచ్చి ప్రకృతి వ్యవసాయంలో భాగమయ్యారు. దీనిలో భాగంగా ఒక ఎకరం వ్యవసాయ భూమిలో జీవామృతం (ఆవు పేడ, ఆవు మూత్రం, బెల్లం, పప్పుల పిండి, రసాయనాలు కలయ పని మట్టి లేదా పుట్ట మట్టి ) తయారు చేసి వాళ్ళ 1 ఎకరం భూమికి పారించడం జరిగింది. దీనివల్ల భూమిలో ఉన్న మేలు చేసే సూక్ష్మజీవుల సంఖ్య పెరిగి భూసారం పెరుగుతుంది. తద్వారా ఆరోగ్యకరమైన, నాణ్యమైన పంట వస్తుంది. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ జమ్మికుంట క్లస్టర్ కో ఆర్డినేటర్ దేవునూరి రవీందర్, ఫీల్డ్ ఫెసిలేటర్ గిరవేన అభిషేక్ యాదవ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్లకు రూ కోటి 2 లక్షలు మంజూరు చేయించిన బండి సంజయ్

మల్యాల, ప్రభాతవార్త

మల్యాల మండలంలోని అన్ని గ్రామాలలో 31 సిసి రోడ్ల నిర్మాణ పనులకు గాను కరీంనగర్ ఎంపీ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ రూ, ఒక కోటి రెండు లక్షల ఉపాధి హామీ నిధులను మంజూరు చేయించారని బుధవారం మల్యాల మండల బిజెపి అధ్యక్షులు మల్లేశం తెలిపారు, మండలంలో అవసరం ఉన్న సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణానికి గాను ప్రతిపాదనలు పంపగా, కేంద్ర సహాయ మంత్రి సంజయ్ ప్రత్యేక చొరవ తీసుకుని చొప్పదండి నియోజకవర్గం లోని మల్యాల మండలానికి ఈజీఎస్ నిధుల ద్వారా పండ్ల మంజూరు కి కృషి చేశారని ఆయన తెలిపారు, ఈ మేరకు కలెక్టర్ ఉత్తర్వులు వెలువడినట్లు వివరించారు,

# నూకపల్లి మోడల్ స్కూల్ లో అడ్మిషన్ లు ప్రారంభం

మల్యాల, ప్రభాతవార్త

మల్యాల మండలం నూకపల్లిలోని మోడల్ స్కూల్ లో 20252026 విద్యా సంవత్సరం కుగాను అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ ఆదిత్య తెలిపారు, 6 తరగతి 7 నుండి పదవ తరగతి లో మిగిలిన సీట్ల కొరకు ఫిబ్రవరి 28 లోగా దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని ఆయన తెలిపారు, అంతేకాకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ, పీహెచ్సీ, ఈ డబ్ల్యూ ఎస్ విద్యార్థులు రూ,125, ఓసి కి చెందినవారు 200 పరీక్ష ఫీజు చెల్లించాలని ఏప్రిల్ 13న పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థుల తమ దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు

# నేడు హుజురాబాద్ లో దివ్యాంగులకు జాబ్ మేళా

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 23వ తేదీ గురువారం దివ్యాంగులకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు హుజురాబాద్ సిడిపిఒ సుగుణ తెలిపారు. హుజురాబాద్ ప్రాంతంలోని 35 సంవత్సరాల లోపు దివ్యాంగులు తమ అర్హత పత్రాలతో జాబ్ మేళాకు హాజరు కావాలని తెలిపారు. జాబ్ మేళా ఉదయం 10 గంటల నుండి నాలుగు గంటల వరకు జరుగుతుందని, వివిధ ప్రైవేట్ కంపెనీలు, స్వచ్ఛంద సంస్థలు హాజరవుతాయని, ఈ అవకాశాన్ని దివ్యాంగులు వినియోగించుకోవాలని ఆమె కోరారు.

# విజయవంతంగా ముందుకు సాగుతున్న ప్రజా ప్రభుత్వం

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

కొనరావుపేట, ప్రభాతవార్త.



రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఒక్కొక్క హామీ అమలుతో విజయవంతంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం కొనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ నెల 26నుంచి నాలుగు పథకాలను అమలు చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రజా పాలన సమయంలో మీరు చేసుకున్న ఈ రోజు చదివిన దానిలో మీ పేరు లేనప్పటికీ గ్రామ సభలలో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. పది సంవత్సరాలుగా పేద ప్రజలు కళ్ల కాయలు కాచేలా ఎదురు చూశామని, అయినా గత ప్రభుత్వం ఒక్క కార్డు కూడా ఇవ్వలేదని అన్నారు. రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వం సన్న బియ్యం అందజేయడం జరుగుతుందని అన్నారు. గ్రామ, వార్డు సభల్లో నూతనంగా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. లబ్ధిదారులను ఎంపిక చేసి ఈ నెల 26వ తేదీన పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. గతంలో లాగానాలుగు గోడల మధ్య ఉండే ఎంపిక ప్రక్రియ కాదని, ప్రజల మధ్య చర్చించి నిజమైన అర్హులను ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. ఈ నెల 26 నుంచి రేషన్ కార్డుల, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రేషన్ కార్డుల్లో పేరు లేని వారు ఈ నెల 21 నుంచి 24 వరకు గ్రామ సభలో తమ తమ పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు. జనవరి 16 నుంచి జనవరి 20 వరకు క్షేత్ర స్థాయి పరిశీలన చేసి జనవరి 21 నుంచి 24 వరకు గ్రామ సభలు నిర్వహించి ప్రభుత్వం చేపడుతున్న 4 కార్యక్రమాలకు జనవరి 26 నుంచి అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవలని అన్నారు. త్వరలోనే కొనరావుపేట మండల పరిధిలోని నాలుగు బ్రిడ్జిల నిర్మాణం చేపడుతామని తెలిపారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు, మార్కెట్ డైరెక్టర్లు బాపెట్టి నాగరాజు, అజీమ్ పాషా, వాల్యా నాయక్, వెంకన్న, నాగభూషణం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, సెస్ మాజీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, గొట్టె రుక్మిణి, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు అంజవ్వ, నాయకులు చేపూరి గంగాధర్, పెంతల శ్రీనివాస్, మానకసత్యం, సదానందం, మహిళలు, నాయకులున్నారు.

# వేములవాడ వార్త



## ఐదు గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు

చందుర్తి, జనవరి22: ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామ సభలు ప్రశాంతంగా జరిగాయి, బుధవారం మండలంలోని నర్సింగాపూర్, జోగాపూర్, బండపల్లి, ఆసిరెడ్డిపల్లి, నర్సింగాపూర్, కిష్టంపేట గ్రామాల్లో అధికారులు గ్రామసభలను నిర్వహించారు. బండపల్లి, కిష్టంపేట గ్రామంలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో తాహాసిల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు, నర్సింగాపూర్ గ్రామంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గంగరాజు ప్రజాపాలన ఫ్లెక్సీలో కేంద్రమంత్రి బండి సంజయ్ ఫోటో లేదని గ్రామసభను బహిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన గ్రామసభల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో స్థానిక పార్లమెంట్ సభ్యులు,కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఫోటో ఏర్పాటు చేయకపోవడానికి నిరసిస్తూ గ్రామసభను బహిష్కరించినట్లు తెలిపారు. అధికారులు అధికార పార్టీ నాయకులకు తొత్తులుగా వివరిస్తున్నట్లు ఉందని, ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలు తగవని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గంగరాజు, చింతకుంట గంగాధర్, సాగర్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులందరికీ న్యాయం జరిగేలా చూడాలి

**- జాబితాలో పేరు లేని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలి**

**- వేములవాడ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు**

వేములవాడ, ప్రభాతవార్త:

అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చేసి న్యాయం జరిగేలా చూడాలని వేములవాడ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు అన్నారు. ప్రజా పాలన రెండవ రోజు వేములవాడ పట్టణంలోని 9, 11, 16 వార్డుల్లో జరిగిన ప్రజా పాలన సభలను మున్సిపల్ చైర్మన్ సందర్శించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు 6 గ్యారెంటీలను తప్పకుండా అమలు చేయాలని, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే అన్ని వార్డులలో ప్రజలు చాలా వరకు దరఖాస్తులు సమర్పించారని, సమర్పించిన వారిలో కొంత మంది పేర్లే అర్హుల జాబితాలో వచ్చాయని, అర్హులై పేర్లు రాని వారు దరఖాస్తులను కూడా పరిశీలించి న్యాయం జరిగేలా చూడాలని వారన్నారు. దరఖాస్తు చేసుకోని వారి కోసం కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని, అదేవిధంగా వార్డులలో నివసిస్తున్న ప్రజలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని, గతంలో మన వేములవాడ పట్టణంలో 800 డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాల కోసం 12 ఎకరాల స్థలాన్ని కేటాయించిందని, ఈ స్థలంలోఓ డబుల్ బెడ్ రూంల ఇల్లు నిర్మించి అర్హులైన పేద ప్రజలకు అందించాలని, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా పని చేసే రైతులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కల్పిస్తున్నారని, అదేవిధంగా పట్టణ ప్రాంతంలో పని చేస్తున్న రైతు కూలీలకు కూడా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని పట్టణ రైతు కూలీలకు కూడా కల్పించాలని మరికొంత మందికే కొత్త రేషన్ కార్డులు వచ్చాయని, కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజలు చాలా వరకు దరఖాస్తులు సమర్పించారని, రాని వారి దరఖాస్తులను కూడా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి అందించాలని, ఆధార్ కార్డు ఎలా ఉందో అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి రేషన్ కార్డు కూడా అలానే అందించాలని, అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాలు అందకుంటే ప్రజల తరుపున పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బింగి మహేష్, వార్డు స్పెషల్ ఆఫీసర్ అభినవ్, మున్సిపల్ వార్డు ఆఫీసర్లు, ఇందిరమ్మ ఇళ్ల వార్డు కమిటీ సభ్యులు, అధికారులు, వార్డు ప్రజలు తదితరులున్నారు.



## న్యాయవాదుల క్రీడలను ప్రారంభించిన జడ్జి జ్యోతిర్మయి

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు రెండు రోజులపాటు నిర్వహిస్తున్న చెస్, షటిల్, క్యారం, క్రికెట్ క్రీడలను బుధవారం జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆటల్లో గెలుపోటములు సహజమని, ఓడిన గెలిచిన స్పోర్టివ్ గా తీసుకోవాలని అన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ న్యాయవాదులు ఎప్పుడూ కేసులతో నిరంతరం పోటీ పడుతుంటారని, వారికి క్రీడలతో మానసిక ఉల్లాసాన్ని అందించే ఉద్దేశంతో క్రీడలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా కోర్టు ఆవరణలో కోర్టుకు వచ్చే కక్షిదారులు, న్యాయవాదులు కూర్చునే విధంగా సిమెంట్ బెంచీలను అందించిన దాత న్యాయవాది జలపతి రెడ్డిని బార్ అసోసియేషన్ హాల్లో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, సీనియర్ సివిల్ కోర్ట్ ఏజిపి బొడ్డు ప్రశాంత్ కుమార్, న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, ప్రతాప సంతోష్ , రేగుల దేవేందర్, విద్యాసాగర్ రావు, వేముల సుధాకర్ రెడ్డి, కోళ్ల శ్రీనివాస్, గడ్డ సత్యనారాయణ రెడ్డి, పర్లపెల్లి అంజయ్య, కటకం జనార్ధన్, పురుషోత్తం, గొంటి శంకర్, నాగుల సంపత్ కుమార్ ,నవీన్ ,ప్రభాకర్ ,రాజు ,మహేందర్, తదితరులున్నారు.

## రిటైర్మెంట్ వయస్సు పెంపు ఆలోచనను విరమించుకోవాలి

**- టిఎస్‌యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిటి రాజు**

కొనరావుపేట, ప్రభాతవార్త.

రిటైర్మెంట్ వయస్సు పెంపు ఆలోచనను విరమించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిటి రాజు డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ వయస్సు పెంపు ఆర్థిక సమస్యలకు పరిష్కారం కాదని, పెన్షనర్ల చెల్లింపులు వాయిదా వేయడం కోసం ఉద్యోగ విరమణ వయస్సు పెంచాలని ప్రభుత్వ యోచన సరైంది కాదని, ఆ ప్రతిపాదన విరమించుకొని పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. పిఆర్‌సి నివేదికను వెంటనే తెప్పించి సంఘాలతో చర్చించి 1.07.2023 నుంచి అమలు చేయాలని, బకాయి పడిన నాలుగు వాయిదాల కరువు భత్యాన్ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కెజిబివి, యుఆర్ఎస్, ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్ట్ ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్ ఇవ్వాలని, గురుకులాల పని వేళలు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అనుకూలంగా మార్చాలని కోరారు. రాష్ట్ర బడ్జెట్లో విద్యకు 15శాతం కేటాయించాలని, విద్యా సంస్థల్లో ఉపాధ్యాయులపై అరాచక శక్తుల దాడులు అరికట్టాలన్నారుఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు గుండమనేని మహేందర్ రావు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మ్యాక వెంకటేశం, గాలిపల్లి సంతోష్ తదితరులున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల కోసమే గ్రామసభలు

చందుర్తి జనవరి 22 ప్రభాతవార్త



స్థానిక సంస్థల ఎన్నికల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహిస్తుందని మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య అన్నారు, బుధవారం ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని గ్రామ సభలు నిర్వహిస్తుందన్నారు, అసెంబ్లీ ఎన్నికల ముందు రైతుకు రైతు భరోసా కింద ఎకరాన 15 వేల రూపాయలు, రెండు లక్షల రుణమాఫీ అని చెప్పి మోసం చేసిందన్నారు, కౌలు రైతులను మోసం చేసిన ప్రభుత్వం ఎకరానా 12 వేల రూపాయలు ఇస్తానని మోసం చేసిందన్నారు, కల్యాణ లక్ష్మి పథకంలో భాగంగా తులం బంగారం ఇవ్వడం లేదన్నారు, ప్రభుత్వం కేవలం స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ గృహాలు తదితర పేరిట మళ్లీ మోసం చేస్తుందన్నారు, ఇప్పటికైనా ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం మోసాలను గుర్తించి ఎండగట్టాలన్నారు,

## ఏ.ఎల్.పి గనిని సందర్శించిన సేఫ్టీ జి.యం

రామగిరి ప్రభాతవార్త:



సింగరేణి కార్పోరేట్ సేఫ్టీ విభాగం జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ బుధవారం అడ్రియాల లాంగ్ వాల్ గనిని సందర్శించారు. ముందుగా వారు అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు, ఆర్.జి.రీజియన్ సేఫ్టీ జి.ఎం కె.హెచ్.ఎన్.గుప్తా లతో పాటు సంబధిత అధికారులలో జరిగిన సమావేశం లో లాంగ్ వాల్ పనితీరుపై చర్చించారు. ఆనంతరం 3 సిమ్ పంచ్ ఎంట్రీ పనులను, లాంగ్‌వాల్ పురోగతిని పరిశీలించి భద్రత వరంగా తీసుకోవాల్సిన చర్యలపై పలు సలహాలు,సూచనలు ఇచ్చారు. వారు మాట్లాడుతూ అనుక్షణం, భద్రతతో విధులు నిర్వహించాలని, నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించుకోవాలని అందుకు కావలసిన ప్రణాళికలను, చర్యలను చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వరరావు, ఏరియా ఇంజినీర్ కె.యాదయ్య, ఎస్వోటుజియం బండి సత్య నారాయణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ యం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఇంజినీర్ టి.రఘు రాం, మేనేజర్ కె.జనార్ధన్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి ఆంగ్ల ప్రతిభ పాటవ పోటీల్లో గర్ల్స్ హై స్కూల్ విద్యార్థికి ద్వితీయ బహుమతి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇంగ్లీష్ టీచర్స్ అసోసియేషన్ నిర్వహించిన ఇంగ్లీష్ ఒలింపియాడ్ జిల్లా స్థాయి పోటీల్లో గర్ల్స్ హైస్కూల్ లో 9వ తరగతి చదువుతున్న కావ్య శ్రీ ద్వితీయ బహుమతి సాధించారు ఈ సందర్భంగా విద్యార్థిని ని పాఠశాల ఉపాధ్యాయ బృందం జ్ఞాపిక ధ్రువ పత్రం అందజేసి అభినందించారు.. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో విజయాలుసాధించి అభివృద్ధి చెందాలని విద్యార్థులు మరింత ముందుకెళ్లాలని కోరారు.. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏ. రామానుజన్..తపస్ జిల్లా అధ్యక్షుడు బోనగిరి దేవయ్య ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి జయశ్రీ శ్రీలత సారాబేగం ఉమా రాణి రాజేందర్ జుబేర్ కమలాకర్ రెడ్డి కరుణాకర్ రాధిక సత్యనారాయణ ఉమేరా బేగం తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ పునర్నిర్మాణానికి ఎమ్మార్వో కి వినతిపత్రం అందజేత

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త



జగిత్యాల మండలం రూరల్ గ్రామం జాబితాపూర్ గ్రామపంచాయతీ పునర్నిర్మాణానికి కోసం ఎమ్మార్వోకి వినతి పత్రం అందించారు పాత గ్రామపంచాయతీ కార్యాలయ ఉన్న ప్రదేశంలో కొత్త గ్రామపంచాయతీ నిర్మిస్తామని సంవత్సరం క్రితం శంకుస్థాపన చేసిన అధికారులు ఇట్టి విషయాన్ని పట్టించుకోవడంలేదని ప్రస్తుతం గ్రామంలో గ్రామపంచాయతీ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వెంటనే గ్రామపంచాయతీ పునర్నిర్మాణాన్ని చేపట్టాలని అరిగెల శ్రీకాంత్ శెట్టి రవి గ్రామ ప్రజలు కొలగని నరేష్ ఏగోలపు సంతోష్ భోగ నరేష్ సీనియర్ నాయకులు వినతి పత్రం అందజేయడం జరిగింది

## మహిళాశక్తి సోలార్ ప్లాంట్ ఏర్పాటు కోసం స్థలాలను పరిశీలించిన రెడీకో అధికారి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ గ్రామాలు తిమ్మాపూర్ పోలాస నర్సింగాపూర్ అంతర్గాం చెలిగల్ తాటిపల్లి మండల రెవెన్యూ అధికారులు గుర్తించిన ప్రభుత్వ స్థలాలను రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి కార్యక్రమం ద్వారా సోలార్ ప్లాంట్ ఏర్పాటు నిమిత్తం బుధవారం రోజున ఆయా గ్రామాల్లో రెడీకో ఎడిఓ లక్ష్మి కాంతరావు స్థలాలను పరిశీలించి సోలార్ ప్లాంట్ ఏర్పాటు కి సాధ్య సాధ్యలను పరిశీలించడం జరిగింది వెంట సెర్ప్ ఎపిడి చరణ్ దాస్ కరెంట్ ఏడీ జావహార్‌లాల్ నాయక్ ఎపియం వి.గంగాధర్ రెవెన్యూ సర్వేయర్ నవీన్ సి.సి.లు గంగారాం రవీందర్ సమాఖ్య అధ్యక్షురాలు సత్యవ్వ తదితరులు ఉన్నారు .

## టిపిటిఎల్ఎ ప్రెసిడెంట్‌గా రహమాన్ నామినేషన్

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



తెలంగాణ ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ అసోసియేషన్ (టిపిటిఎల్ఎ) జమ్మికుంట మండల అధ్యక్షుడుగా స్రవంతి, జూనియర్ కళాశాలలో లెక్చరర్ గా పనిచేస్తున్న మహ్మద్ రహమాన్ బుధవారం ఎలక్షన్ కమిటీ గా వ్యవహరిస్తున్న డాక్టర్ పుల్లూరి సంపత్ రావు కి తమ అనుచరులతో నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా జమ్మికుంట మండల ప్రెసిడెంట్ గా పోటీకి నిలుస్తున్న రహమాన్ మాట్లాడుతూ ప్రైవేటు ఉపాధ్యాయులు, లెక్చరర్స్ తమ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతానని, అందరికి హెల్త్ కార్డులు, పిఎఫ్ లు కట్టించడం కోసం యాజమాన్యాలతో పోరాటం చేస్తానని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో పనిచేస్తున్న వారికి సెలవు దినాలు వర్తించేలా కృషి చేస్తానని తెలిపారు. విద్యావంతులైన ఉపాధ్యాయులు మా విన్నపాన్ని మన్నించి ఈనెల 26న జరిగే ఎన్నికల్లో నాకు ఓటు వేసి గెలిపించగలరని ఓటర్లను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త మహమ్మద్ అంకూస్, ఉపాధ్యాయులు చుక్క భాస్కర్, కొంద విజయ్, అంజి బాబు, శ్రీనివాస్, కిషన్, రాజేందర్, తబస్సుమ్, స్వప్న, మమత, అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ బాల రాముని ప్రాణ ప్రతిష్ట ప్రథమ వార్షికోత్సవం

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



అయోధ్య శ్రీ బాల రాముని ప్రాణ ప్రతిష్ట ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా వేములవాడలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు అయోధ్య రామ మందిరం గురించి ఉపన్యాసాలు ఇవ్వడం జరిగింది. బాల రాముని గురించి పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మాతాజీలు, ఆచార్యులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారని ప్రధానాచార్యులు చిలుక గట్టు తెలిపారు.

# మంథని వార్త



## నాలుగు గ్రామాల్లో గ్రామ సభలు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని నాలుగు గ్రామాల్లో బుధవారం గ్రామ సభలను నిర్వహించారు. రెండవ రోజు మండలంలోని దరియాపూర్, ఓడేడు, సీతంపేట, లక్కారం గ్రామాల్లో ఈ గ్రామ సభలను అధికారులు చేపట్టారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభల్లో నూతనంగా రేషన్ కార్డులకు 195, ఇందిరమ్మ భరోసా పథకానికి 155, ఇందిరమ్మ ఇళ్లకు 195, రైతు భరోసా పథకానికి 18 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. గ్రామాల వారిగా దరియాపూర్‌లో రేషన్ కార్డులకు 7, ఇందిరమ్మ ఇళ్లకు 3, రైతు భరోసా పథకానికి ఒక దరఖాస్తు రాగా, ఓడేడు గ్రామంలో రేషన్ కార్డులకు 57, ఇందిరమ్మ భరోసాకు 2, ఇందిరమ్మ ఇళ్లకు 3 దరఖాస్తులు వచ్చాయి. అదేవిధంగా సీతంపేట గ్రామంలో రేషన్ కార్డులకు 58, ఇందిరమ్మ భరోసా పథకానికి 73, ఇందిరమ్మ ఇళ్లకు 106, రైతు భరోసా పథకానికి 16 దరఖాస్తు రాగా, లక్కారం గ్రామంలో రేషన్ కార్డులకు 73, ఇందిరమ్మ భరోసా పథకానికి 80, ఇందిరమ్మ ఇళ్లకు 83, రైతు భరోసా పథకానికి 1 దరఖాస్తు వచ్చినట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా అర్హుల జాబితాను ఈ సందర్భంగా ప్రకటిస్తూ, అర్హులైన వారు ఆందోళన చెందకుండా మళ్లీ దరఖాస్తు చేసుకుంటే అర్హులను గుర్తించి వారికి కూడా పథకాలను వర్తింపజేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు.

## పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త:



మహిళలు స్వయం ఉపాధి రంగంలో వ్యాపారాలను అభివృద్ధి పథంలో నడిపించుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ జిందం గల అన్నారు. పట్టణంలోని ఒకటో వార్డు మహిళా సమైక్య పొదుపు సంఘ భవనాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ బుధవారం ప్రారంభించారు. అనంతరం పదో వార్డులోని కల్వర్టు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి అనేక కోట్లతో అభివృద్ధి పనులను చేయడం జరిగిందన్నారు. ప్రతి వార్డులో మహిళ పొదుపు సంఘాలను నిర్మించుకోవడం జరిగిందన్నారు. పదో వార్డులో మూడు లక్షల జనరల్ నిధులనుండి కల్వర్టు నిర్మాణం చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లావణ్య, మున్సిపల్ డి ఈ వాణి, ఒకటవ వార్డ్ కౌన్సిలర్ , పోచవేని సత్య, పదో వార్డ్ కౌన్సిలర్ బొల్గం నాగరాజ్ , నాయకులు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రజల ముంగిట్లో ఎనిమిది సంక్షేమ పథకాలు

**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు**

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రజల ముంగిట్లో 8 పథకాలు ఉంటాయని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరామరావు అన్నారు ఈ నెల 26 నుండి నాలుగు సంక్షేమ పథకాల ప్రారంభ కార్యక్రమం బుధవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో జరిగిన గ్రామసభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై సందర్భంగా మాట్లాడుతూగత ప్రభుత్వంలో కరెంటు బిల్లులు కట్టలేక ఇబ్బంది పడ్డ ప్రజలకు 200 యూనిట్ల విద్యుత్ మాఫీ చేసి సుమారు 80 శాతం మంది ప్రజలు కట్టే విద్యుత్ బిల్లు ప్రభుత్వం భరిస్తుంది అని అన్నారు. గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు రాక ప్రజలందరికీ ఎంతో ఇబ్బంది పడ్డారని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి రేషన్ కార్డులు ఇచ్చారని ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్ కార్డులు లేని వారందరికీ సీఎం రేవంత్ రెడ్డి ఇవ్వడం జరుగుతుంది అన్నారు. ఇల్లు లేని వారికి సొంత ఇంటి స్థలం ఉంటే 5 లక్షలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు కట్టించడం జరుగుతుంది అన్నారు. మండల కేంద్రంలో ఉన్న 278 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇక్కడ ఇల్లు లేని వారందరికీ ఇవ్వడం జరుగుతుంది అన్నారు. ఈ నియోజకవర్గానికి ప్రతి సంవత్సరానికి 3500 ఇండ్లు మంజూరు కావడం జరుగుతుందని నాలుగు సంవత్సరాలుగా దశలవారీగా ఇండ్లు లేని వారందరికీ ఇవ్వడం జరుగుతుంది అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఈ నాలుగు సంక్షేమ పథకాలు ఎలాంటి అవినీతికి తావు లేకుండా ఎంపిక చేయడం జరిగింది అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా ఉన్నప్పుడు చేసిన వాగ్దానాలన్నీ అధికారంలోకి వచ్చిన తర్వాత నెరవేర్చడం జరుగుతుంది అన్నారు. భూమిలేని నిరుపేదలందరూ ఉపాధి హామీలో సంవత్సరానికి 20 రోజుల పని దినాలు చేసి ఉంటే వారికి ప్రభుత్వం ఆరు నెలకు 6000 చొప్పున 12000 ఇవ్వడం జరుగుతుంది అన్నారు. గత ప్రభుత్వంలో ఈ నియోజకవర్గంలో రైతులు పండించిన వడ్లకు ఐదు కిలోల నుంచి 20 కిలోల వరకు క్వింటాలుకు కట్ చేసి రైతులను నిలువున ముంచింది అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఈ నియోజకవర్గంలో రెండు పంటల వరి ధాన్యముకు గింజ కటింగు లేకుండా కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు చేయించి రైతులను ఆదుకున్నమన్నారు ఈ నియోజకవర్గంలో సన్న వడ్లకు 52 కోట్లు రైతులకు బోనస్ పడ్డాయని, మిగిలిన రైతుల మరో ఆరు కోట్ల 40 లక్షల బోనస్ త్వరలో పడుతుంది అన్నారు. గత ప్రభుత్వం అధికారంలో ఉండి ఈ రాష్ట్రంలో ఏడున్నర లక్షల కోట్ల అప్పు చేసిందని, ఈ అప్పు భారాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రజల మీద ఎలాంటి పన్ను వేయకుండా ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నాడు అన్నాడు. టేలండ్ ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు నాతోపాటు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ కష్టపడుతున్నాడని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా సారయ్య గౌడ్ ను సభాముఖంగా అభినందించారు. ఎస్సారెస్పీ కాలువ కు మరమతులు చేసేందుకు 49 లక్షలు ప్రతిపాదనలు చేయడం జరిగిందని కాల్వ షటర్ కోసం 29 లక్షలు కూడా మంజూరికి మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి కానుకూలంగా స్పందించారని, ఈ మరమ్మతులు పూర్తయితే 200 క్యూసెక్కుల నీరు ఎస్సారెస్పీ కాల్వ ద్వారా హోస్సేన్ మియా వాగులోకి కేవలం మూడు రోజుల్లోనే వచ్చి పెద్దరాతుపల్లి వరకు సాగునీరు అందుతుంది అన్నారు. మేము ప్రజా పాలకులను కాదు సేవకులమని ఎప్పుడు ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీ మాల, ఎంపీడీవో రామ్మోహనాచారి, తహసీల్దార్ ఎండి వకీల్, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, గజానవేణి సదయ్య, తులా మనోహర్ రావు,సబ్బని రాజమల్లు,అల్లం దేవేందర్, పులి ఇంద్ర కర్ణన్ రెడ్డి,బంగారి రమేష్, మాధను సతీష్, రానవేనా శ్రీనివాస్,సోనాయిలెంకం శివ,రావి సాధనందం, క్రాంతి, మరియు ఎంపీ ఓ కిరణ్ గ్రామ కార్యదర్శి సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లకేతమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ అడ్లూరి

గొల్లపల్లి ప్రభాతవార్త :



మండలంలోని నందిపల్లె లో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గొల్లకేతమ్మ అమ్మవారి పట్నాల ఉత్సవాలలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్.అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నందిపల్లెలో మాలగామ మల్లన్న దేవాలయానికి వచ్చే భక్తులకు నీటికి ఇబ్బందులు అవుతున్నాయని గత కొద్ది రోజుల క్రితం గ్రామస్తులు ప్రభుత్వ విప్ కు విన్నవించగా వెంటనే స్పందించి బోర్వెల్ ని మంజూరు చేశారు అట్టి బోర్వెల్ కు మోటార్ బిగించిన అనంతరం బుధవారం రోజున గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా గ్రామస్తులు ప్రభుత్వ విప్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్ ,వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ ఈర్నాల రాజేశ్వర్, యాదవ సంఘం అధ్యక్షులు అత్తిని మల్లయ్య,ఉపాధ్యక్షులు ఎక్కలదేవి లక్ష్మణ్,ఎక్కల్ దేవి గంగయ్య, అత్తిని రాజయ్య,కాశవేని కొమురయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు నేరెళ్ల మహేష్,కాశారపు అరవింద్ గౌడ్,రంగు శ్రీను నాయకులు పాల్గొన్నారు.

## వెంగలపూర్లో ఫాక్స్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్ కు వినతి

గొల్లపల్లి ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలంలోని వెంగళపూర్ గ్రామంలో ఫ్యాక్స్ సొసైటీ ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్మపురి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.వెంగలాపూర్ గ్రామం చుట్టుపక్కల గ్రామాల రైతులకు అందుబాటులో ఉండడం వల్ల రైతులకు లబ్ధి చేకూరుతుందని కావున వెంగలాపూర్ గ్రామంలో నూతన సహకార సంఘం ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ను కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండ్ర గంగారెడ్డి, మేడిపల్లి రాజేందర్, గడ్డం అనిల్ రెడ్డి, మాజీ సర్పంచ్ బలబక్తుల కిషన్ ,మాజీ ఉపసర్పంచ్ ఎడమల మల్లారెడ్డి, వనపర్తి రాజేందర్, కొండ్ర మల్లారెడ్డి, ఇన్నంటి తిరుపతి, మేడిపల్లి జలంధర్ రెడ్డి, మేడిపల్లి మధు, రంగు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికే

**-తహసిల్దార్ యాకన్న**

ఓదెల ప్రభాతవార్త.



రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందుతాయని తహసిల్దార్ బి యాకన్న తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం నాలుగు పథకాల అమలు లో భాగంగా బుధవారం ఓదెల మండలంలోని అబ్బిడి పల్లి, లంబాడి తండా గ్రామ సభలో తహసిల్దార్ బి యాకన్న ఆదేవిధంగా పిట్టల ఎల్లయ్య పల్లెలో గ్రామసభలో ఎంపీడీవో జీ తిరుపతి ,గూడెం గ్రామసభలో పశు వైద్యాధికారి జీలకుంట, హరిపురం గ్రామాలలో గ్రామసభలు నిర్వహించినారు సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న నాలుగు పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందజేస్తామని అదేవిధంగా అర్హులైన వారు అప్లికేషన్ పెట్టుకోవాలని వారన్నారు నాలుగు పథకాలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందజేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి భాస్కర్ ఎంపీఓ ఎండి షబ్బీర్ పాషా ఎస్ ఆర్ ఎస్ పి శివరాజ్, ఏ ఈ ఓ లు సంధ్య మోనిక ఏఈవోలు అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

## రెండవ రోజు కొనసాగిన ప్రజా పాలన గ్రామ సభలు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలోని పలు గ్రామాలలో బుధవారం అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. మండలంలోని మడిపల్లి, అంకుషాపూర్, జగ్గయ్యపల్లి, పెద్దంపల్లి గ్రామాలలో జమ్మికుంట మండల తహశీల్దార్ రమేష్ బాబు ఆధ్వర్యంలో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రమేష్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుపేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని, దీనిలో భాగంగా రేషన్ కార్డులను మంజూరు చేయడంతో పాటు అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమేష్ బాబు, స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శి అంజిరెడ్డి, ఏఈఓ రాంప్రసాద్, కాంగ్రెస్ నాయకులు ఎగ్గెటి సదానందం, మ్యాకమల్ల అశోక్, చిన్నవేన రమేష్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎలిగేడు సహకార సంఘంలో పెద్ద మొత్తంలో అవకతవకలు

**-మందు విందుకే తీర్మానాల మీద సంతకాలు మామూళ్ల మత్తులో సహకార సంఘం అధికారులు**

ప్రభాతవార్త ఎలిగేడు:

రైతులకు తక్కువ వడ్డీతో రుణాలు ఇచ్చి వారిని ఆర్థికంగా ప్రోత్సహించేందుకు ఏర్పడ్డ సహకార సంఘం భూముల కొనుగోళ్లలో గోదాముల నిర్మాణాల్లో పెద్ద మొత్తంలో అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి సహకార సంఘం పరిధిలో శివ పల్లి నర్సాపూర్ ఎలిగేడు లాలపల్లి ధీమల పేట తెలుకుంట గ్రామాల్లో గోదాముల నిర్మాణాల పేరుతో భూములు కొన్న సహకార సంఘం ఎలిగేడు మండల కేంద్రంలో గోదాము నిర్మాణానికి 10 గుంటలకు 10 లక్షలు వెచ్చించి కొనుగోలు చేసి 13 లక్షలకు ఒప్పందం చేసుకొని కొనుగోలు దారునికి 10 లక్షలే ఇచ్చారని విశ్వసనీయ సమాచారం మూడు లక్షలు పాలకవర్గం వాటాలుగా పంచుకున్నారా లేక ఆ డబ్బులు సంఘం అభివృద్ధికి ఖర్చు చేశారా అని తేల్చవలసింది సహకార సంఘం అధికారులేనని రైతులు డిమాండ్ చేస్తున్నారు శివ పల్లె గోదాం పేరిట పాత బిల్డింగును ఆరు లక్షలకు కొనుగోలు చేసి పది లక్షలకు తీర్మానం చేసుకోవడం వెనుక మతలబు ఏమిటో అధికారులే తేల్చాలి పాత భవనాన్ని పునర్నిర్మాణం పేరిట 22 లక్షలు అయినట్టు తీర్మానం చేసుకోవడం ఒక ప్రైవేటు ఇంజనీర్ ద్వారా ఎంబి రికార్డులు చేసుకోవడంలో పెద్ద మొత్తంలో అవకతవకలు జరిగాయని వాదనలు ఉన్నాయి. రైతుల సంక్షేమం కోసం పనిచేస్తామని రైతుల ఓట్లతో గెలిచిన డైరెక్టర్లు ఏ పనికి ఎంత ఖర్చు చేస్తున్నారో లెక్కలు చూడకుండా మందు విందు ఇస్తే తీర్మానాల మీద సంతకం పెడుతున్నారని వాదనలు ఉన్నాయి. ఐదు లక్షలు దాటిన నిర్మాణానికి టెండర్లు పిలిచి నిర్మాణాలు చేయవలసి ఉన్న పాలకవర్గం తీర్మానాలతో చైర్మనే నిర్మాణాలు చేస్తూ మాకు అవకాశం ఇవ్వడం లేదని కొంతమంది పేరు చెప్పని డైరెక్టర్లు వాపోతున్నారు. సహకార సంఘంలో పెద్ద మొత్తంలో అవకతవకలు జరుగుతున్న సహకార అధికారులు మామూళ్ల మత్తులో పాలకవర్గానికే వంత పాడడంపై తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వం నియమించిన ఇంజనీర్ తో ఎంబీ రికార్డులు చేయించేవలసి ఉన్న ప్రైవేటు వ్యక్తుల ద్వారా ఎంబిలు చేసుకుని తమ ఇష్టానుసారంగ బిల్లులు పెట్టుకొని సహకార సంఘం నిధులు దుర్వినియోగం చేస్తున్నారని రైతులు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. సహకార సంఘంలో జరిగే లావాదేవీలపై బ్యాంకు సిబ్బంది వివరాలు ఇవ్వకుండా పాలకవర్గానికి వత్తాసు పలుకుతున్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి సహకార సంఘం లో జరుగుతున్న అవకతవకలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుచున్నారు.

## లొత్తునూరులో ఉచిత పశు వైద్య శిబిరం

గొల్లపల్లి ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలంలోని లొత్త నూర్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య గర్భకోశ వ్యాధి చూడి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి గర్భకోశ వ్యాధులకు చికిత్స అందించారు 20 పశువులకు చూడి పరీక్షలు నిర్వహించి దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. రైతులకు సెక్స్ సోర్టెడ్ స్మేమన్ పైన అవగాహన కల్పించారు పశువులకు వేయించడం వల్ల అన్ని దూడలు మాత్రమే పుడతాయని రైతులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్లు తిరుపతి గౌడ్,అచ్చే శ్రీనివాస్, రవీందర్ అసిస్టెంట్లు ప్రవీణ్, సంధ్య, గోపాల మిత్రలు శ్రీకాంత్, రవీందర్ ,బుదారపు నరహరి పాల్గొన్నారు

# సిఐఇఆర్ పోర్టల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

**- పోగొట్టుకున్న, చోరీకి గురైన 200 మొబైల్‌ఫోన్స్ అప్పగింత**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.



పోగొట్టుకున్న, చోరీకి గురైన మొబైల్ ఫోన్స్‌ను సిఇఐఆర్ పోర్టల్ ద్వారా తిరిగి పొందే సేవలను సద్వినియోగం చేసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ప్రజలకు సూచించారు. సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ కమలాకర్ నేతృత్వంలో రామగుండం కమిషనరేట్ సిసిఎస్, ఐటి సెల్ బృందాలు రికవరీ చేసిన 200 సెల్‌ఫోన్స్‌ను కమిషనరేట్ కార్యాలయంలో ఫోన్ రికవరీ మేళాను బుధవారం ఏర్పాటు చేసి అందజేశారు. ముఖ్య అతిథిగా రామగుండం సిపి ఎం.శ్రీనివాస్ హాజరై బాధితులకు మొబైల్ ఫోన్స్‌ను అప్పగించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ దొంగతనం కాబడిన కానీ లేదా పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ల ఆచూకీ కోసం సిసిఎస్‌తోపాటు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇప్పటి వరకు 5280 సిఇఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయగా, ఇందులో ఇప్పటి వరకు 1538 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించడం జరిగిందని తెలిపారు. మొబైల్ ఫోన్ రికవరీలో పాల్గొన్న సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ కమలాకర్, ఐటి సెల్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, సిసిఎస్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ఎస్‌ఐలు ఎ.మధుసూదన్ రావు, కె.నరేష్, బి.జీవన్, ఎం.చంద్రశేఖర్, ఎం.శివకేశవులు, ఎన్.శ్రీధర్, బి.భూమన్న, ఎన్.శామ్యూల్ పాల్, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, దేవేందర్, ప్రేమ్‌సింగ్, సత్తయ్య, హేమ సుందర్, దేవేందర్, కానిస్టేబుల్స్ రాజమౌళి, విష్ణు, జి.సతీష్, జయచంద్ర, బి.శ్రీనివాస్, భరత్, ఐటి సెల్ కో ఆర్డినేటర్ హెడ్ కానిస్టేబుల్ రాము, బి.రమేష్, వి.రాజేందర్‌లను సిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ కమలాకర్, ఐటి సెల్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్ తదితరులున్నారు.



# నారాయణపూర్ రిజర్వాయర్ పనులు పూర్తి చేస్తాం

**-తక్కువ ఆయకట్టుకు లక్షల కోట్లు గత ప్రభుత్వం కేటాయింపు**

**-ప్రాజెక్టుల జాబితాలో నారాయణపూర్ చేరుస్తాం**

**-మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

చొప్పదండి/గంగాధర:









ప్రభుత్వ పథకాల అమలుకు గ్రామసభల నిర్వహణలో భాగంగా గంగాధర మండలం నారాయణపూర్ లో ఏర్పాటు చేసిన గ్రామ సభకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి, నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి హాజరయ్యారు. నారాయణపూర్ రిజర్వాయర్ ను సందర్శించారు. అనంతరం గ్రామసభలో మాట్లాడుతూ గత ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేసి తక్కువ ఆయకట్టుకు నీరిచ్చిందని అన్నారు. ఈ ప్రభుత్వం తక్కువ ఖర్చులో ఎక్కువ ఆయకట్టుకు నీరు ఇచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నదని తెలిపారు. అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న ప్రాజెక్టుల జాబితాలో నారాయణపూర్ రిజర్వాయర్ ను చేరుస్తామని తెలిపారు. ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి అవసరమైన సుమారు 70 కోట్ల రూపాయలు విడుదల చేస్తామని ప్రకటించారు. ఏడాదిలోగా ప్రాజెక్టు పూర్తిస్థాయిలో ఆయ కట్టుకు నీళ్లు అందిస్తుందని అన్నా రు. రిజర్వాయర్ ముంపు విషయంలో నారాయణపూర్ ప్రజలకు న్యాయం చేస్తామని తెలిపారు. నారాయణపూర్ లో నాలుగు ప్రభుత్వ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరికి పథకం వర్తించేలా చూస్తామని తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగును నింపేందుకు తమ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని వివరించారు. పదేళ్లుగా ఎదురుచూస్తున్న వారందరికీ రేషన్ కార్డు... మంత్రి పొన్నం రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్న వారందరికీ కార్డు అందుతుందని తెలిపారు. దేశంలో మరెక్కడా లేనివిధంగా తెలంగాణలో ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలు అమలు చేశామని, ఈనెల 26న మరో నాలుగు పథకాలకు శ్రీకారం చుట్టామని వివరించారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని, ఎవరూ ఆందోళన చెందవద్దని తెలిపారు. జనవరిలోనే ఎల్లంపల్లి జలాలు విడుదల ..ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంగతంలో ఎప్పుడూ లేనివిధంగా జనవరి మాసంలోనే నారాయణపూర్ జలాశయానికి ఎల్లంపల్లి నీరును విడుదల చేశామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మెట్ట ప్రాంతంగా ఉన్న చొప్పదండి నియోజకవర్గంలో జల యజ్ఞంలో భాగంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నారాయణపూర్ జలాశయానికి శ్రీకారం చుట్టిందని గుర్తు చేశారు. 90 శాతం పనులు కూడా పూర్తి చేసిందని అన్నారు. మిగిలిన 10 శాతం పనులను గత సర్కారు పట్టించుకోలేదని అన్నారు. నారాయణపూర్ జలాశయం పనులన్నీ పూర్తి చేస్తామని, మిగిలిన ఆయకట్టుకు కూడా నిరందిస్తామని వివరించారు. ప్రభుత్వ పథకాల కోసం ప్రజలు గతంలో సమర్పించిన దరఖాస్తులన్నీ పరిగణలోకి తీసుకున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. అర్హులుగా ఉన్న వారి పేరు గ్రామసభలో లేకపోతే అక్కడే దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. చాలా ఏళ్లుగా పెండింగ్లో ఉన్న రేషన్ కార్డుల ప్రక్రియ త్వరలో పూర్తవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు లక్ష్మీ కిరణ్, ప్రపుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జడ్పీ సీఈవో శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ చొప్పదండి మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి చొప్పదండిపట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి వైస్ చైర్మన్ తోట కరుణాకర్ మండల శాఖ అధ్యక్షులు పురమళ్ళ మనోహర్ వెళ్లిచాలా తిరుమలరావు రోమాల రమేష్ డోర్ దోర్నాల శ్రీనివాసరెడ్డి బూరుగు గంగన్న ముత్యం శంకర్ ఉడ్నాల యుగ్నేష్ రాచమల్ల భాస్కర్ గంగాధర సుదర్శన్ నాగేందర్ పడాల రాజయ్య తాళ్ల శ్రీనివాస్ నగేష్ గుజ్జులబాపురెడ్డి నరస గౌడ్ అట్ల రాజిరెడ్డి బత్తిని సత్తయ్య మోహన్ రెడ్డి జరతి సత్తయ్య రాజేశం మేక వినోద్ ఆదిపల్లి శ్రీనివాస్ కరీం సంపత్ కుమార్ స్వామి ముత్య శంకర్ పల్నాటి శంకర్ మధు కర్ణాకర్ రామడుగు మండల శాఖ అధ్యక్షులు జవాజి హరీష్ పలు రైతులు పాల్గొన్నారు

## ఘనంగా భారత రాజ్యాంగం 75 వ వార్షికోత్సవం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

సంవిధాన్ గౌరవ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బిజెపి ఎస్సీ బస్తీలలో భారత రాజ్యాంగం 75 వ వార్షికోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఇప్పల నర్సింగాపూర్, గాంధీనగర్ లలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. రాజ్యాంగం గొప్పతనాన్ని స్మరించుకున్నారు. బిజెపి పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు, కార్యక్రమ కో ఆర్డినేటర్ సారయ్య, కొలి పాక శ్రీనివాస్, మహేష్, సంజీవ్, రాజశేఖర్, తిప్పబత్తిని రాజు, సంజీవరెడ్డి, కొమురయ్య, సమ్మి రెడ్డి, హరీష్, రాజు, హృతిక్, వీరయ్య, సమ్మిరెడ్డి, అనిల్, రామ్ రెడ్డి, మల్లారెడ్డి, అజయ్, అజయ్, సంపత్, సంపత్, గంధం అనిల్, పర్థం రాము, సాయి, గంగరాజు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాల అమలు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

గోదావరిఖని, ప్రభాతవార్త:




అర్హులందరికీ సంక్షేమ పథకాల అమలవుతాయని, ప్రజలు ఎవరూ కూడా ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాలకుర్తి మండల కేంద్రం, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 38వ డివిజన్ సంజయ్ గాంధీ నగర్‌లో నూతన ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై నిర్వహించిన గ్రామ, వార్డు సభలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసే ప్రి సంక్షేమ పథకం అర్హులందరికీ అందేలా చర్యలు చేపట్టామని, సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని తెలిపారు. ప్రస్తుతం తయారు చేసిన జాబితా ప్రాథమిక జాబితా మాత్రమేనని, ఇందులో మార్పులు చేర్పులు ఉంటాయని, ప్రాథమికంగా ప్రకటించిన జాబితాలో ఒకటి రెండు మిస్ అయినా ఎటువంటి ఆందోళన అవసరం లేదని, దరఖాస్తు అందిస్తే వారం పది రోజులలో వాటిని విచారించి పథకాల లబ్ధి చేకూరుస్తామని అన్నారు. 2023లో వచ్చిన ప్రజా పాలన దరఖాస్తులు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు, మీ సేవా దరఖాస్తులను క్రోడీకరించి రేషన్ కార్డులు కొత్తగా అందించేందుకు జాబితా సిద్ధం చేశామని, ఈ జాబితాను ప్రజలు పరిశీలించి అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని, రేషన్ కార్డులకు అర్హులు ఇంకా ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజా పాలనలో వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, ఇందిరమ్మ ఇండ్ల సర్వే వివరాలను పరిశీలించి అర్హులను ఎంపిక చేశామని అన్నారు. వితంతువులు, దివ్యాంగులు, అత్యంత నిరుపేదలు ప్రాధాన్యతగా జాబితా సిద్ధం చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని, ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోకపోతే దరఖాస్తు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో ఎవరికైనా సొంత ఇండ్లు ఉండి ఉంటే సమాచారం అందిసే విచారణ చేస్తామని, ఇండ్లు ఉన్న వారి పేర్లు తొలగించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ, పాలకుర్తి తహశీల్దార్ జ్యోతి, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## లబ్ధిదారులందరికి సంక్షేమ పథకాలు అమలు చేయాలి

**- కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్**

**- జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు వినతిపత్రం సమర్పించిన ఎమ్మెల్యే**

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



కోరుట్ల నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలను అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు వినతిపత్రం అందచేసినట్లు కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులకు గతంలో లాగా ఎలాంటి ఆంక్షలు లేకుండ ఏ సర్వేలు లేకుండ ఎకరానికి 7500 వ్యవసాయ పెట్టుబడి సాయం అందించాలని, రైతులకు ఎగ్గొట్టిన రైతు భరోసా నిధులు కూడా ఇవ్వాలని కోరారు. ఇల్లు లేని ప్రతి పేదవారికి గృహనిర్మాణ పథకం అమలు చేయాలనీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమి లేని ప్రతి ఒక్కరికి, ఒక ఎకరం ఉన్న రైతులకు కూడా అమలు చేయాలనీ విజ్ఞప్తి చేసారు. రైతు రుణమాఫీ సక్రమంగా జరగలేదని, రుణమాఫీ కానీ రైతుల పక్షాన కూడా ప్రభుత్వం ఆలోచించాలని వినతిపత్రం ద్వారా కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు.